


# విభారే

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY

PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి మంగళవారం 01 ఫిబ్రవరి 2022 సంపుటి: 03 సంచిక: 150 పేజీలు: 4 వెల: రూ 3-00



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి

రి.నెం. 119/2015

ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా

ఉచిత కళ్యాణ మండపం | స్వయం ఉపాధి శిక్షణ | ఉచిత రక్తదానము | ఉచిత న్యాయ సలహాలు | ఉచిత కంప్యూటర్ శిక్షణ

సంప్రదించవలసిన చిరునామా

అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి అడ్వకేట్ B.A.L.L.B

ఆళ్లగడ్డ

9440232308,9494498787


## పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖపై సీఎం జగన్ సమీక్ష; కీలక ఆదేశాలు




అమరావతి: పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలపై సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం సమీక్ష చేపట్టారు. ఈ శాఖల పరిధిలో వివిధ కార్యక్రమాలను సమగ్రంగా సమీక్షించిన సీఎం పలు ఆదేశాలు ఇచ్చారు. జాతీయ ఉపాధిహామీ పథకం పనులు, జగనన్న పచ్చతోరణం, వైఎస్సార్ జలకళ, గ్రామీణ ప్రాంతాల్లో క్లాప్ కింద కార్యక్రమాలు, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం, మరమ్మతులు, గ్రామీణ మంచినీటి సరఫరా తదితర కార్యక్రమాలపై సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ ఏమన్నారంటే..ఉపాధిహామీ పనులుప్రాధాన్యతా క్రమంలో ఉపాధిహామీ పనులు చేపట్టాలి అధికారులకు సీఎం ఆదేశంగ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు, వైయస్సార్ హెల్త్ క్లినిక్, వైయస్సార్ డిజిటల్ లైబ్రరీల పూర్తికి ప్రాధాన్యత ఇవ్వాలన్న సీఎంఅమూల్ పాలసేకరణ చేస్తున్న జిల్లాలను, ప్రాంతాలను దృష్టిలో పెట్టుకుని బీఎంసీయూలను పూర్తిచేయాలన్న సీఎంజాతీయ ఉపాధి హామీ పథకం కింద రాష్ట్రానికి వస్తున్న నిధులను దృష్టిలో ఉంచుకుని ప్రాధాన్యతా క్రమంలో వీటిని పూర్తిచేయడానికి తగిన కార్యాచరణతో ముందుకు సాగాలన్న ముఖ్యమంత్రి

జగనన్న స్వచ్ఛ సంకల్పం, క్లాప్ కార్యక్రమాలు

జగనన్న స్వచ్ఛ సంకల్పం, ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ, ప్రాసెస్‌లపై సీఎం సమీక్ష

నవంబర్‌లో గ్రామీణ ప్రాంతాల్లో 22 శాతం ఇళ్లనుంచి చెత్తసేకరణ ప్రారంభమై ప్రస్తుతం 61.5శాతానికి చేరుకున్నామన్న అధికారులు

అక్టోబరు కల్లా పూర్తి లక్ష్యాన్ని చేరుకుంటున్నామన్న అధికారులు

గ్రామాల్లో పరిశుభ్రత మెరుగుపరచాలని సీఎం ఆదేశాలు

మురుగు నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలన్న సీఎం

వివిధ గ్రామాల్లో మురుగు నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను ప్రత్యేక సర్వేద్వారా గుర్తించిన అధికారులుదాదాపు 582 ప్రాంతాలను గుర్తించిన అధికారులు

ఇక్కడ సాయిల్ బయోట్రీట్‌మెంట్, వెట్ ల్యాండ్‌ట్రీట్‌మెంట్, వేస్ట్ స్టెబిలైజేషన్ పాండ్స్ తదితర పద్ధతుల్లో శుద్ధికి ప్రణాళికను వివరించిన అధికారులు

వెంటనే ఈపనులు చేపట్టాలని సీఎం ఆదేశం

ఏడాదిలోగా పూర్తిచేయడానికి తగిన చర్యలు తీసుకోవాలన్న సీఎం

కట్టిన తర్వాత వాటి నిర్వహణపైనా తగిన చర్యలు తీసుకోవాలన్న సీఎం

కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్వహణపైనా ప్రత్యేక శ్రద్ధ పెట్లాలన్న సీఎం

పాదయాత్రలో గ్రామాల్లో పరిస్థితులు చూపినప్పుడు ఆవేదన కలిగిందన్న సీఎం

అలాంటి పరిస్థితులను మార్చాలన్న సీఎంనివాసప్రాంతాల్లో మురుగునీరు నిల్వ ఉండే పరిస్థితులు ఉండకూడదన్న సీఎంప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందాలన్న సీఎంఎఫ్ఎస్‌టీపీ ప్లాంట్ల ఏర్పాటుపైనా ప్రణాళిక వివరించిన అధికారులువీటి నిర్వహణపైనా ప్రత్యేక దృష్టిపెట్టాలన్న సీఎంవైఎస్సార్ జలకళవైయస్సార్ జలకళపైనా సీఎం సమీక్షప్రతి నియోజక వర్గానికి ఒక రిగ్గును అప్పగించాలన్న సీఎంఈ రిగ్గు ద్వారా రైతులకుబోర్లు వేయించాలన్న సీఎందీనివల్ల బోర్లు వేసే పని క్రమంగా ముందుకు సాగుతుందన్న సీఎంబోరు వేసిన వెంటనే మోటారును బిగించాలన్న సీఎంరోడ్ల నిర్మాణం, నిర్వహణరోడ్ల నిర్మాణం, నిర్వహణపైనా సీఎం సమీక్షగత ప్రభుత్వం హయాంలో రోడ్ల నిర్మాణం, మరమ్మతులను పూర్తిగా గాలికొదిలేశారుఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా రెండేళ్ల విస్తారంగా వర్షాలు కురిశాయి. దీంతో రోడ్లు బాగా దెబ్బతిన్నాయి క్రమం తప్పకుండా చేయాల్సిన నిర్వహణను వదిలేయడంతో అన్ని రోడ్లనూ ఒకేసారి నిర్మించి, మరమ్మతు చేయాల్సిన అవసరం ఏర్పడిందిభవిష్యత్తులో రోడ్ల నిర్వహణ, మరమ్మతులు, నిర్మాణంపై అత్యుత్తమ కార్యాచరణ ఉండాలి

ఏ దశలోకూడా నిర్లక్ష్యానికి గురికాకుండా క్రమం తప్పకుండా మెయింటైనెన్స్ పనులు నిర్వహించాలి

## కొత్త జీవోల ప్రకారమే ఉద్యోగులకు జీతాలు: మంత్రి బొత్స


అమరావతి: పీఆర్సీ ఇచ్చిన తర్వాత ఉద్యోగులకు కొన్ని సందేహాలు వ్యక్తం చేయడంతో వెంటనే ప్రభుత్వం స్పందించి కమిటీ వేసిందని మున్సిపల్‌శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. సమస్యలపై చర్చకు ఉద్యోగులను ఆహ్వానించామని,




అయినప్పటికీ ఉద్యోగులు రాలేదన్నారు. మూడు రోజులు ఎదురు చూసినా ఉద్యోగులు రాలేదని, వాళ్లు రాకుండా ద్వితీయ శ్రేణి వాళ్లను పంపారని చెప్పారు. ఇకపై కొత్త జీవోల ప్రకారమే ఉద్యోగులకు జీతాలు అందుతాయని పేర్కొన్నారు. ఉద్యోగులందరూ ప్రభుత్వంలో భాగమేనని, ఉద్యోగుల సమస్యల కోసమే సీఎం కమిటీ వేశారని మంత్రి బొత్స తెలిపారు. ఉద్యోగులు ఏ కోరిక కోరినా సమంజసంగా ఉండాలన్నారు. రాష్ట్ర పరిస్థితిని ఉద్యోగులు అర్థం చేసుకోవాలని సూచించారు. ఉద్యోగులు ప్రభుత్వానికి సహకరించకుండా నిరసన చేస్తూనే జీతాలు ఇవ్వమంటున్నారని, తాము ఒకటో తేదీనే జీతాలు ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని స్పష్టం చేశారు. మాట తూలితే దానికి సంఘ నాయకులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.

## ఆ అంశాలను కేంద్రం సానుకూలంగా పరిష్కరిస్తుందని ఆశిస్తున్నాం: విజయసాయిరెడ్డి

న్యూఢిల్లీ: బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి వర్చువల్‌గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం జగన్ ఇటీవల ప్రధానమంత్రికి సమర్పించిన వినతి పత్రంలోని అంశాలను కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరిస్తుందని ఆశిస్తున్నాం. పార్లమెంటు సమావేశాలు సజావుగా జరిగేందుకు చర్యలు తీసుకోవాలి. అడ్డుకునే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి. పెగాసెస్ వ్యవహారం సామాన్య ప్రజలకు సంబంధించింది కాదు. ఎల్ఐసీ, బీపీసీఎల్, వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నాం.కరోనా నేపథ్యంలో రాష్ట్రాలకు జీఎస్టీ నష్టపరిహారాన్ని మరో ఐదేళ్ల పాటు పొడిగించాలి. మధ్యతరగతి ప్రజలకు స్వల్ప మొత్తంతో ఆరోగ్య భీమా వర్తింపజేయాలి. తక్షణమే జనాభా లెక్కల సేకరణ చేపట్టాలి. అందులో కులాల వారి గణన కూడా చేయాలి. కేంద్ర ప్రభుత్వం



ప్రభుత్వ రంగ సంస్థలలో 10 లక్షల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి. నిర్ణీత కాల వ్యవధిలో నియామకాలు పూర్తి చేసేలా యూపీఎస్సీ తరహాలో స్టాఫ్ సెలక్షన్ కమిషన్, ఆర్ఆర్‌బీకి సైతం చట్ట బద్ధత కల్పించాలి' అని అఖిలపక్ష సమావేశంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయిరెడ్డి కోరారు.

## కరోనాపై భారత్ స్ఫూర్తిదాయక పోరాటం: రాష్ట్రపతి ప్రసంగం





న్యూఢిల్లీ: భారతీయులందరికీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ 'స్వాతంత్ర్య అమృతోత్సవ్' శుభాకాంక్షలు తెలియజేశారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరులందరికీ నివాళులు తెలియజేశారు. కరోనా మహమ్మారిపై భారత్ పోరాటం స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. రాష్ట్రపతి ప్రసంగంతో పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు సోమవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యాయి. ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగిస్తూ, దేశం సాధించిన ప్రగతి, సురక్షిత భవిష్యత్ కోసం ప్రభుత్వం ఏ విధంగా ముందుకు వెళ్తోందో వివరించారు. 'సబ్ కా సాత్ సబ్ కా వికాస్' మూలసూత్రంతో ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. వచ్చే 25 ఏళ్ల పాటు దేశ పునాదులు పటిష్టంగా ఉండేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. పేద ప్రజలకు గూడు (ఆవాసం) కల్పించే హక్కును సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, ఏ ఒక్కరూ ఆకలితో నిద్రపోకూడదనే సంకల్పంతో ముందకు వెళ్తోందని అన్నారు. హర్ ఘర్ జల్ ఇనీషియేటివ్ కింద గ్రామీణ ప్రాంతాల్లోని ఇళ్లకు ఆరు కోట్లకు పైగా ట్యాప్ వాటర్ సౌకర్యం కల్పించిందని చెప్పారు. దేశంలోని రైతులందరికీ సాధికారత కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్రపతి ప్రశంసించారు. కీలక విధానాల్లో రైతులు, చిన్నరైతులకు అండగా ప్రభుత్వం ఉంటుందని భరోసా ఇచ్చారు. రైతుల ఆదాయం పెరిగేందుకు పలు చర్యలు తీసుకుందని చెప్పారు. దేశ వ్యవసాయ ఎగుమతులు రూ.2 లక్షల కోట్లు దాటాయని చెప్పారు. 2020-21 కోవిడ్ మహమ్మారి సమయంలోనూ 30 కోట్ల టన్నుల ఆహారధాన్యాలు పండించారని, 33 కోట్ల హార్టీకల్చర్ ఉత్పత్తులు సాధించారని చెప్పారు. ప్రభుత్వం 433 లక్షల మెట్రిక్ టన్నుల గోదువులు సేకరించిందని, దీంతో 50 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరిందని చెప్పారు. వ్యాక్సినేషన్ ప్రోగ్రాం ద్వారా కోవిడ్‌పై పోరాటం భారతదేశ సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటారని ప్రభుత్వాన్ని రాష్ట్రపతి ప్రశంసించారు. కేవలం ఏడాది కంటే తక్కువ వ్యవధిలోనే 150 కోట్ల మందికి పైగా వ్యాక్సిన్ డోసులు తీసుకోవడం రికార్డని చెప్పారు. 70 శాతం మంది లబ్ధిదారులు రెండో డోసు కూడా తీసుకున్నారని చెప్పారు. వ్యాక్సిన్‌తో కోట్లాది మంది ప్రజల ప్రాణాలు కాపాడగలిగామని అన్నారు. స్వాతంత్ర్యం, సమత్వం, సామరస్యం ఆధారిత సమాజమే ఆదర్శ సమాజమని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను రాష్ట్రపతి తన ప్రసంగంలో గుర్తుచేశారు. ప్రజాస్వామ్య పునాదులు ప్రజలను గౌరవించడంలోనే ఉందని, బాబాసాహెబ్ మార్గదర్శక సూత్రాలు, సిద్ధాంతాలకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఫార్మారంగానికి ప్రభుత్వం దన్నుగా నిలుస్తోందని చెప్పారు. ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకాల ద్వారా ఫార్మారంగం అభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. ఆయుర్వదం, దేశవాళీ చికిత్స వంటివి కూడా ప్రభుత్వ పథకాలంతో లబ్ధి పొందుతున్నాయని చెప్పారు. పేద ప్రజల హెల్త్‌కేర్‌కు ఆయుష్మాన్ భారత్, ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన ఎంతగానో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. భవిష్యత్తులో ఎలాంటి హెల్త్‌కేర్ సంక్షోభాన్నైనా నివారించేందుకు రూ.64,000 కోట్లతో ఆయుష్మాన్ భారత్ హెల్త్‌కేర్ ఇన్‌ఫ్రాస్టక్చర్ మిషన్ సిద్ధం చేస్తున్నట్టు చెప్పారు.

## లోక్‌సభ ముందుకు ఆర్థిక సర్వే.. వచ్చే ఏడాది ఆర్థిక వృద్ధి ఎంతంటే?



కేంద్ర బడ్జెట్ 2022-23 సమావేశాలు లాంఛనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 11 గంటలకు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించడంలో బడ్జెట్ సమావేశాలకు తెర లేచింది. దీంతో బడ్జెట్‌కు ముందు ఎంతో కీలకంగా పరిగణించే ఆర్థిక సర్వే 2021-22ను ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతరామన్ లోక్‌సభ ముందుకు తెచ్చారు. ఈసారి ఆర్థిక సర్వే సింగిల్ వాల్యూమ్‌గా రానుంది. ఈ సర్వేలో కీలక అంశాల విషయానికి వస్తే వచ్చే ఆర్థిక సంవత్సరానికి దాదాపు 9 శాతం వృద్ధిని అంచనా వేసింది. ఈ రోజు మధ్యాహ్నం 3.30 గంటలకు రాజ్యసభ ముందు ప్రవేశపెట్టిన తర్వాత ఆర్థిక సర్వే బహిరంగపరచబడుతుంది. బడ్జెట్-2022కు ముందు ఆర్థిక సర్వే ఎంతో కీలకంగా మారనుంది. ప్రతీ ఏడాది బడ్జెట్ సెషన్‌లో సమర్పించే ఆర్థిక సర్వే చాలా ముఖ్యమైనది. ఇది దేశ ఆర్థికాభివృద్ధికి తీసుకున్న చర్యలను వివరిస్తుంది. ఆర్థిక సర్వే(ఇఞనీనినీఎతిఞ ాబీతీలవఎ 2021-22) ప్రతి సంవత్సరం బడ్జెట్‌కు ముందు రెండు సంపుటాలుగా సమర్పిస్తారు. ఈ సారి మాత్రం ఒకే సంపుటిగా ఆర్థిక సర్వేను ప్రవేశ పెట్టారు. బ్లూమ్‌బర్గ్ ప్రకారం ఈజ22గాను జీడీపీ గ్రోత్ రేట్ 9.2 శాతం ఉంటుందని వెల్లడించింది. భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధికి ఎదురవుతున్న అడ్డంకులను ఎలా ఎదుర్కొంటారనే దానిపై పూర్తి వివరణ ఈసారి ఆర్థిక సర్వేలో కనిపించకపోవచ్చు. సాధారణంగా, ఆర్థిక సర్వేలో వారు రాబోయే అడ్డంకులు, వాటిని ఎదుర్కోవటానికి రోడ్‌మ్యాప్ గురించి పూర్తి వివరాలను ఇందులో ఉంటాయి.

## ఏడుగురు న్యాయవాదులకు హైకోర్టు న్యాయమూర్తులుగా పదోన్నతి

న్యూఢిల్లీ: ఏడుగురు న్యాయవాదులకు ఏపీ హైకోర్టు న్యాయమూర్తులుగా పదోన్నతి



లభించింది. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ నేతృత్వంలోని కొలీజియం సిఫారసు మేరకు సోమవారం జాబితా విడుదలైంది. జడ్జిలుగా పదోన్నతి పొందిన వాళ్లలో కొనగంటి శ్రీనివాసరెడ్డి, గన్నమనేని రామకృష్ణ ప్రసాద్, వెంకటేశ్వర్లు నిమ్మగడ్డ, రాజశేఖర్ రావు, సత్తి సుబ్బారెడ్డి, రవి చీములపాటి, వి.సుజాత ఉన్నారు.

## ర్యాలీలు, రోడ్‌షోలపై ఫిబ్రవరి 11 వరకూ నిషేధం పొడిగింపు: ఈసీ




న్యూఢిల్లీ: అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న 5 రాష్ట్రాల్లో ఫిజికల్ ర్యాలీలు, రోడ్‌షోలపై విధించిన నిషేధాన్ని మరోసారి ఎన్నికల కమిషన్ (ఈసీ) సోమవారంనాడు పొడిగించింది. ఫిబ్రవరి11వ తేదీ వరకూ నిషేధాన్ని పొడిగిస్తున్నట్టు ఈసీ ప్రకటించింది. ఐదు రాష్ట్రాల్లో కోవిడ్ పరిస్థితిని సమీక్షించిన అనంతరం ఫిజికల్ ర్యాలీలపై నిషేధం పొడిగించాలని నిర్ణయించినట్టు తెలిపింది. గోవా, మణిపూర్, పంజాబ్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లోని కోవిడ్ పరిస్థితిపై ప్రధాన ఎన్నికల కమిషనర్ సుశీల్ చంద్ర, ఎన్నికల కమిషనర్లు రాజీవ్ కుమార్, అనూప్ చంద్ర పాండే సమగ్ర సమీక్ష జరిపారు. అనంతరం కొత్త మార్గదర్శకాలను ప్రకటించారు. ఫిజికల్ పబ్లిక్ మీటింగులు, ఇండోర్ మీటింగులు, ఇంటింటి ప్రచారాలకు సంబంధించిన కొన్ని సడలింపులను ఈసీ ప్రకటించింది. ఫిజికల్ ర్యాలీల్లో గరిష్టంగా 1,000 మంది వరకూ అనుమతిస్తారు. ఇండోర్ మీటింగ్‌లకు 500 మందిని, డోర్-టు-టోర్ ప్రచారానికి 20 మందిని అనుమతిస్తారు. రాజకీయ పార్టీలు, పోటీ చేసే అభ్యర్థులు కోవిడ్ నిబంధనలను, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. కాగా, ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరి 10, మార్చి 7వ తేదీ మధ్య జరుగుతాయి. మార్చి 10న ఓట్ల లెక్కింపు జరుగుతుంది

## 'ప్రజలంతా చూస్తున్నారు బుద్ధి తెచ్చుకో'

తాడేపల్లి: వినోద్ జైన్ లాంటి వాళ్లను పెంచి పోషిస్తున్న టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఏ విధంగా దీక్షలు చేస్తారని ఎమ్మెల్సీ పోతుల సునీత ప్రశ్నించారు. నారీ సంకల్ప దీక్ష చేసే అర్హత టీడీపీకి లేదని సునీత స్పష్టం చేశారు. సోమవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం నుంచి మీడియాతో మాట్లాడిన పోతుల సునీత.. 'చంద్రబాబు ప్రజలంతా చూస్తున్నారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకో. నారీ సంకల్ప దీక్ష ఎలా చేస్తారు. టీడీపీలో చాలా మంది నాయకులు దుశ్శాసనుల్లా మారారు. కాల్ మనీ సెక్స్ రాకెట్ లాంటి సంఘటనలో ఎన్నో ఉన్నాయి. చంద్రబాబు మహిళలకు ఏమి చేసాడో ధైర్యంగా చెప్పమనండి. ఆయనకు ఉంది ఎల్లో మీడియా తప్ప చెప్పుకోడానికి ఏమీ లేదు. ఇలా మహిళల పట్ల వ్యవహరిస్తే పతనం తప్పదు. ముప్పై లక్షల మందికి చంద్రబాబు ఏమైనా ఇల్లు ఇచ్చాడా...?, డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తానని పసుపు కుంకుమ అంటూ వాళ్ళని మోసం చేసాడు. దిశా చట్టం తీసుకొచ్చి మహిళకు అండగా నిలిచిన ఘనత మాది. అతనికి ఉరి శిక్ష వేయాలని సీఎం గారిని కోరుతున్నా. సీఎం వైఎస్ జగన్ రాష్ట్రములో ఉన్న ప్రతి మహిళ రక్షణ కోసం పాటుపడుతున్నారు. రిషితేశ్వరికి న్యాయం చేయలేని ప్రభుత్వం చంద్రబాబుది. 2014-19 రేప్ మర్డర్ కేసులు విచారణకు 343 రోజులు పట్టింది. ఇప్పుడు వారం రోజుల్లోనే కేసులు విచారణ చేస్తున్నారు..ఇవన్నీ చూసి ఓర్చుకోలేక చంద్రబాబు గోబెల్స్ ప్రచారం చేస్తున్నాడు' అని అన్నారు.



# సంపాదకీయం

మంగళవారం 01 ఫిబ్రవరి 2022

## కవ్విస్తున్న చైనా

అసలే సంబంధాలు అంతంత మాత్రమైనప్పుడు, కొద్దిపాటి కవ్వింపు చర్యలైనా పరిస్థితిని క్లిష్టతరం చేస్తాయి. భారత్‌తో సరిహద్దు వెంట చైనా తాజా చర్యలు అచ్చం అలాగే ఉన్నాయి. అరుణాచల్ ప్రదేశ్‌లోని 15 ప్రాంతాలకు చైనా తన సొంత నామకరణాలు చేస్తూ, డిసెంబర్ 30న చేసిన ప్రకటన అలాంటి చర్యల్లో ఒకటి. అలాగే, ఆంగ్ల సంవత్సరాదికి గల్వాన్ లోయలో చైనా సైనికులు తమ దేశ పతాకావిష్కరణ చేసి, 'ఒక్క అంగుళం భూమినైనా వదిలేది లేదు' అని పేర్కొన్న వీడియోలు కాక రేపుతున్నాయి. ఇక, జనవరి 1 నుంచి చైనా సరికొత్త సరిహద్దు చట్టం తెచ్చింది. వాస్తవాధీన రేఖ (ఎల్‌ఏసీ) వెంట సైనిక, పౌర వినియోగాలకు వీలుగా చైనా మరిన్ని నమూనా సరిహద్దు గ్రామాలను నిర్మించనుంది. వెరసి, దేశ ఉత్తర సరిహద్దుల్లో భారత్ మరిన్ని సవాళ్ళను ఎదుర్కోక తప్పేలా లేదు.అరుణాచల్‌ను 'దక్షిణ టిబెట్' పేరిట తమ అధికారిక చైనీస్ పత్రాలు, భౌగోళిక పటాల్లో ప్రమాణీకరించాలని డ్రాగన్ చూడడం దురాలోచన. 'అరుణాచల్ ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగం' అని మన ప్రభుత్వం ఘాటుగా చైనాకు చెప్పాల్సి వచ్చింది. 2017 ఏప్రిల్‌లో కూడా చైనా ఇలాగే అరుణాచల్‌లోని 6 ప్రాంతాలకు చైనీస్ పేర్లు పెట్టింది. అప్పట్లో దలైలామా భారత సందర్శనతో ఈ కడుపుమంట చర్యకు దిగింది. గతవారం పలువురు భారత పార్లమెంట్ సభ్యులు ప్రవాసంలో ఉన్న టిబెటన్ పార్లమెంట్ ఉత్సవానికి హాజరయ్యారు. దానికి ప్రతిచర్య అన్నట్టుగా అరుణాచల్‌లోని 25 జిల్లాల్లో 11 జిల్లాలకు విస్తరించిన తాజా పేర్ల జాబితా వెలువడింది. అందులో 8 పట్నాలతో పాటు, 4 కొండలు, 2 నదులు, ఓ కొండ కనుమ ఉన్నాయి. జాగ్రత్తగా చూస్తే, మొత్తం అరుణాచల్ అంతటి పైనా తనదే పట్టు అని పునరుద్ఘాటించడానికే చైనా ఈ నిర్ణీత స్థలాలను ఎంపిక చేసుకుంది. భారత్, భూటాన్‌లతో భౌగోళిక సరిహద్దులను ఏకపక్షంగా పునర్లిఖించే ప్రయత్నంలో భాగంగానే చైనా కొత్త సరిహద్దు చట్టం తెచ్చినట్టు కనిపిస్తోంది. ఒక పక్క ఆ చట్టం, మరోపక్క భారత్‌తో వివాదం ఉన్న భూసరిహద్దుల్లో 2017 నుంచి 628 'షియావోకాంగ్' నమూనా గ్రామాల నిర్మాణం ఆందోళన రేపుతున్నాయి. సరిహద్దు సమస్యకు 'సైనిక పరిష్కారం' అనే పరిస్థితిని చైనీస్ కమ్యూనిస్ట్ పార్టీ (సీసీపీ) సృష్టిస్తోందా అనిపిస్తోంది. చైనా అత్యున్నత శాసన నిర్మాణ వ్యవస్థ 'నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్' స్థాయీ సంఘం నిరుడు అక్టోబర్ 23న ఈ కొత్త సరిహద్దు చట్టానికి ఆమోదముద్ర వేసింది. మొత్తం 7 అధ్యాయాలు, 62 అధికరణాలున్న చట్టం ఇది. 'చైనాలోని భూసరిహద్దు ప్రాంతాల రక్షణ, వినియోగం కోసం' అంటూ ఈ చట్టం తెచ్చామన్నారు. దాదాపు 22,457 కిలోమీటర్ల మేర భూసరిహద్దును 14 దేశాలతో చైనా పంచుకుంటోంది. మంగోలియా, రష్యాల తర్వాత చైనాకు మూడో అతి పెద్ద సరిహద్దు భారత్‌తోనే! తూర్పు లద్దాఖ్ సరిహద్దు అక్సాయ్ చిన్‌లో భారత భూభాగంలో 38 వేల కి.మీ.ల భాగాన్ని చైనా ఆక్రమించుకుందని దీర్ఘకాలంగా మన దేశ ఆరోపణ. ఇది కాక, 1963లో పాకిస్తాన్ తాను ఆక్రమించుకున్న భారత భూభాగంలో 5,180 కి.మీ.ల మేర చైనాకు కట్టబెట్టింది. ఆ సరిహద్దు సమస్యలు సాగుతుండగా, లద్దాఖ్‌లోని గల్వాన్ లోయలో 2020 జూన్ 15న భారత, చైనా సేనల మధ్య హింసాత్మక ఘర్షణ రేగింది. గత 45 ఏళ్ళుగా ఎన్నడూ లేని రీతిలో జరిగిన ఆ ఘర్షణలో 20 మంది భారత సైనికుల మరణం, ఇరుదేశాల మధ్య సైనిక ప్రతిష్టంభన, 20 నెలలుగా అనేక విడతలుగా దౌత్య, సైనిక వర్గాల చర్చలు నడుస్తున్న చరిత్ర. గతంలో లౌక్యంగా దౌత్యం నడుపుతూ వచ్చిన బీజింగ్ తన ఆర్థిక, సైనిక సంపత్తితో ఇప్పుడు ఏ దేశాన్నైనా అయితే మిత్రుడు, కాదంటే శత్రువు అన్న పద్ధతిలోనే చూస్తోంది. ఒక పక్క సరిహద్దు గ్రామాల నిర్మాణంతో ఇరుకున పెడుతూనే, రాజకీయ స్థాయిలో మన దేశానికీ ? పొరుగు దేశాలైన నేపాల్, భూటాన్‌లకూ మధ్య చిచ్చు రేపేందుకు ప్రయత్నిస్తోంది. మాల్దీవులు, శ్రీలంకల్లో, ఇంకా చెప్పాలంటే హిందూ మహాసముద్రంలో భారత ప్రాబల్యాన్ని తగ్గించాలని చూస్తోంది. అందుకే, జాతీయ భద్రత భారత్ ముందున్న సవాలు. భారతీయ ప్రాంతాలకు చైనీయుల కొత్త నామకరణం ప్రతీకాత్మకమే కావచ్చు. కానీ, తద్వారా సరిహద్దు వివాదాలపై చైనా సరికొత్త వైఖరి ఏమిటన్నది అర్థమవుతోంది. అదీ కీలకం. కొత్త సరిహద్దు చట్టం తీసుకురాక ముందు నుంచీ భారత్‌తో దూకుడుగా ఉన్న చైనా... అవసరమైతే ఇక ఈ చట్టాన్ని సాధనంగా వాడుకుంటుంది. ఏ దేశమైనా తమ భూభాగాన్ని రక్షించుకోవడం చేసే పనే. చైనా ఆ పనే చేస్తానంటోంది. కానీ ఆ భూభాగం ఏమిటన్నదే ప్రశ్న. ఇప్పటి దాకా చర్చలతో ఎల్‌ఏసీ సహా సరిహద్దు సమస్యల్ని పరిష్కరించుకోవాలని చూశారు. ఇప్పుడిక బలప్రయోగంతో డ్రాగన్ ఆ పని చేయాలనుకుంటోందన్న మాట. ఈ చట్టం పట్ల భారత్ ఆందోళన వ్యక్తం చేస్తున్నది అందుకేసైనిక స్థాయిలో భారత్ ఇప్పటికే అమెరికాకు దగ్గరై, ఆస్ట్రేలియా, జపాన్‌లతో కలసి చతుర్భుజ కూటమి 'క్వాడ్'లో పాల్గొంటూ చైనాకు చెక్ పెట్టాలనుకుంటోంది. ఆర్థిక స్థాయిలో చైనా ప్రాబల్య మున్న ఆసియా ప్రాంత స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం 'ఆర్‌సీఈపీ'కి భారత్ దూరంగా నిలిచింది. బ్రిటన్, ఆస్ట్రేలియా, దుబాయ్, ఇజ్రాయెల్ లాంటి వ్యూహాత్మక భాగస్వాములతో ద్వైపాక్షిక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పంద ప్రయత్నాల్లో ఉంది. ఇక, జాతీయ భద్రతలో చైనా ముప్పు తప్పించుకోవాలంటే దేశమంతటా ఒక్క తాటిపైకి రావాలి. మతప్రాతిపదికన మనుషులను కేంద్రీకృతం చేసే రాజకీయం అందుకు ఇబ్బంది అని గ్రహించాలి. సరిహద్దు భద్రతే సర్వోన్నతమని గుర్తించాలి.

## వివాదాలకు కేరాఫ్ అడ్రస్ గా సోము



విజయవాడ, జనవరి 31, (న్యూస్ పల్స్)సోము వీర్రాజుకు ఏమయింది? వరస వివాదాల్లో చిక్కుకుంటున్నారు. సాధారణంగా బీజేపీ నేతలు టంగ్ స్లిప్ కారు. ఆచితూచి మాట్లాడుతుంటారు. ఉత్తరాది రాష్ట్రాల్లో నేతలు కొంత వివాదాస్పద వ్యాఖ్యలు చేసి వార్తల్లోకి ఎక్కుతుంటారు కాని, దక్షిణాది బీజేపీ నేతలు మాత్రం కొంత సంయమనంగానే ఉంటారు. కానీ ఎందుకో ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు పదే పదే వివాదాలకు తన మాటలతో తావు కల్పిస్తున్నారు. ఎందుకిలా వ్యవహరిస్తున్నారన్నది పార్టీలో కూడా చర్చనీయాంశమైంది.సోము వీర్రాజు కొంతకాలం క్రితం చీప్ లిక్కర్ పై మాట్లాడి పార్టీని పలుచన చేశారు. తాము అధికారంలోకి వస్తే యాభై రూపాయలకే చీప్ లిక్కర్ ఇస్తామని, కోటిమంది తాగుబోతులు బీజేపీకే ఓటు వేయాలని కోరారు. ఇది జాతీయ స్థాయిలో చర్చనీయాంశమైంది. సోషల్ మీడియాలో నెటిజన్లు సోము వెంట పడ్డారు. సారాయి వీర్రాజుగా కూడా బిరుదు సంపాదించుకున్నారు. చివరకు తన ఉద్దేశ్యం అది కాదని, ప్రభుత్వ దోపిడీని తెలియజేద్దామన్న ఉద్దేశ్యంతో అన్నానని కొంత తప్పించుకునే ప్రయత్నం చేశారు. అప్పటికే జరగాల్సిన డ్యామేజీ జరిగిపోయింది ఇక తాజాగా రాయలసీమపై చేసిన వ్యాఖ్యలు మరోమారు దుమారం రేపింది. రాయలసీమ, కడప జిల్లాలకు ఎయిర్ పోర్టులు ఎందుకని, హత్యలు చేసేవాళ్లకు ఎయిర్ పోర్టులు అవసరమా? అని ప్రశ్నించారు. దీనిపై పెద్ద దుమారమే రేగింది. రాయలసీమ నుంచి నిరసనలు వెల్లువెత్తాయి. దీంతో నాలుక్కర్చుకున్న సోము వీర్రాజు రాయలసీమ ప్రజలకు క్షమాపణ చెప్పారు. ఇప్పటికి రెండుసార్లు సోము వీర్రాజు నోరు జారి వీధిన పడ్డారు. ఫ్రస్టేషన్...? అయితే దీనికి కారణం ఏంటన్న ప్రశ్న పార్టీ నేతల నుంచే విన్పిస్తుంది. సోములో ఇటీవల ఫ?రస్టేషన్ ఎక్కువగా కన్పిస్తుందంటున్నారు. త్వరలో తన అధ్యక్ష పదవీకాలం పూర్తి అవుతుండటం, అధినాయకత్వం తన మాటకు విలువ లేకుండా వ్యవహరించడంతోనే సోము వీర్రాజు ఫ్రస్టేషన్ కు గురవుతున్నారంటున్నారు. కనీసం పార్టీని బలోపేతం చేసే ప్రయత్నం చేయకపోగా తన మాటలతో కమలాన్ని మరింత బలహీనం చేస్తున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. మొత్తం మీద సోము లో ఉన్న ఫ్రస్టేషన్ కు గల కారణాలను వెతికే పనిలో పడ్డారు ఏపీ బీజేపీ నేతలు.

## రబీలోనూ తగ్గిన పంటల సాగు

ఏలూరు జనవరి 31, (న్యూస్ పల్స్)ఈ తడవ రబీలోనూ పంటల సాగు తగ్గే సూచనలు కనిపిస్తున్నాయి. తుపాన్లు, భారీ వర్షాలు కరువు, కరోనా, గిట్టుబాటు లేమి వలన ఖరీఫ్‌లో ప్రభుత్వ లెక్కల ప్రకారమే నాలుగున్నర లక్షల ఎకరాల్లో సేద్యం లేకపోగా, రబీలో సైతం అదే ధోరణి కొనసాగుతోంది. రబీలో ఇప్పటి వరకు కావాల్సిన సాగులో 4.32 లక్షల ఎకరాల తగ్గుదల ఉంది. తొమ్మిది శాతం విస్తీర్ణం బీడు పడింది. ఆహారధాన్యాలే 3.40 లక్షల ఎకరాలు తగ్గాయి. ఇప్పటికి వరి బటాబటిన పడగా, చిరుధాన్యాలు, పప్పులు, నూనెగింజలు సహా అన్ని పంటలూ సాధారణ స్థాయి కంటే తక్కువ సాగయ్యాయి. అక్టోబర్ 1 నుండి రబీ మొదలవగా, సీజన్‌లో నాలుగు నెలలు గడిచినా సాగులో లోటు కొనసాగుతోంది. ఇంకా సమయం నెల రోజులే ఉన్న నేపథ్యంలో సాగు ఏ మేరకు సాగుతుందో సందేహాత్మకమైంది. రబీ సాధారణ సాగు 22.91 లక్షల హెక్టార్లు కాగా జనవరి 27 నాటికి 20.90 లక్షల హెక్టార్లలో సాగు కావాలి. కానీ 18.36 లక్షల హెక్టార్లలోనే పంటల సేద్యం జరిగింది. లోటు 1.73 లక్షల హెక్టార్లు (4.32 లక్షల ఎకరాలు). ఆహార పంటలు ఇప్పటికే 8 శాతం తగ్గాయి. ఈ మారు వరి సాగుపై ప్రభుత్వం ఆంక్షలు పెట్టింది. బోర్ల కింద ప్రత్యామ్నాయ పంటలు వేయమంది. కృష్ణా డెల్టాలో వరి నాట్లకు నీళ్లివ్వలేమని పేర్కొంది. దాంతో రబీలో వరి సాగు నిరుటి మీద తగ్గుతుందని అందరూ ఊహించారు. ఇప్పటికైతే బటాబటిన నాట్లు పడ్డాయి. నెల్లూరు, ఉభయగోదావరిలో వరి సాగు కాస్త పెరగ్గా, కృష్ణాలో గతేడాది ఈపాటికి 21 వేల హెక్టార్లలో వరి నాట్లు పడగా ఈ తడవ మూడు వేల హెక్టార్లలోపు నాట్లు పడ్డాయి. ప్రత్యామ్నాయ పంటలన్నా వాటి సాగు పెరిగింది లేదు. చిరుధాన్యాలు 22 శాతం తగ్గాయి. మొక్కజన్న సైతం పది శాతం లోటులో ఉంది. పప్పుధాన్యాల సాగు 8 శాతం తగ్గింది. మామూలుగా రబీలో పప్పుశనగ ఎక్కువ సాగవుతుంది. ఆ పంట సైతం 9 శాతం తగ్గింది. కర్నూలులో బాగా తగ్గింది. పెసర 17 శాతం తగ్గగా, మినుములు మాత్రం రెండు శాతం ఎక్కువ సాగయ్యాయి. వాణిజ్య పంటలు మిరప, పొగాకు సైతం తక్కువగానే సాగయ్యాయి.జిల్లాలవారీగా విశాఖపట్నంలో అతి తక్కువ 59 శాతం సాగు నమోదైంది. అనంతపురం, తూర్పుగోదావరి, నెల్లూరులో వంద శాతానికి మించి పంటలు సాగయ్యాయి. తతిమ్మా జిల్లాల్లో 70-90 శాతం సేద్యం జరిగింది.

## పరిహారానికి నిబంధనాలు...

కాకినాడ, జనవరి 31, (న్యూస్ పల్స్)అంతుబట్టని తెగుళ్ల కారణంగా ఖరీఫ్‌లో మిర్చి పంట నష్ట పోయిన రైతులను ఆదుకునే విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దోబూచులాడుతున్నాయి. సహాయంపై ఎటూ తేల్చకుండా నాన్చుతున్నాయి. రైతులను ఏ రూపేణా ఆదుకోవాలనే దానిపై ఇప్పటికైతే స్పష్టత లేదు. పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ.. రెండు మార్గాల్లో ఎంతో కొంత ఇచ్చి చేతులు దులుపుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో తర్జనభర్జనలు సాగుతున్నాయి. కాగా నిబంధనలు ప్రస్తుతం మిర్చికి జరిగిన నష్టానికి వర్తిస్తాయా లేదా అనే దానిపై అయోమయం నెలకొంది. రాష్ట్రంలో దిగుబడి ఆధారిత, వాతావరణ ఆధారిత బీమా పథకాలు అమల్లో ఉన్నాయి. కేంద్రంతో సంబంధం లేకుండా రాష్ట్రం స్వంతంగా వీటిని అమలు చేస్తోంది. కేంద్రానికి చెందిన ఫసల్, తాజా పర్చిన వాతావరణ ఆధారిత స్కీంలకు నిర్దేశించిన మార్గదర్శకాలనే ప్రామాణికంగా తీసుకుంది. ఇ-క్రాప్‌లో సాగులు నమోదైతేనే రాష్ట్ర బీమా పథకాలు అమలవుతాయి. మిర్చి విషయంలో బీమా పథకాల నోటిఫికేషన్లు ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా ఉన్నాయి. కేవలం విపత్తులు, వాతావరణ పరిస్థితులే వర్తిస్థాయి. అలాంటప్పుడు బీమా స్కీంలు తామర తెగులుకు వర్తించబోవన్న వాదన ఉంది. కేంద్రంతో నిమిత్తం లేకుండా రాష్ట్రం ఇన్సూరెన్స్‌లను అమలు చేస్తున్నందున పూర్తి భారం రాష్ట్రమే మోయాల్సి ఉంది. కానీ బీమాపై కేంద్రానికి రాశామని ఎపి ప్రభుత్వం చెబుతోంది. ఇతర రాష్ట్రాల్లో కేంద్ర బీమా పథకాలే అమల్లో ఉన్నాయని, అక్కడ ఏం చేస్తే ఇక్కడా అదే కేంద్రం చేయాల్సి ఉంటుందని అంచనా వేస్తోంది.మిర్చి రైతులను ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడంపై చర్చలు సాగుతున్నాయి. వర్షాలు, వరదలు, కరువు, వడగండ్ల వానలు, మంచు తుపాన్ల వంటి ప్రకృతి వైపరీత్యాలకు ఇన్‌పుట్ సబ్సిడీ వర్తిస్తుంది. విపత్తు సహాయ నిధి నుండి చెల్లింపులు చేయాలి. కేంద్ర, రాష్ట్ర నిబంధనలు వర్తిస్తాయి. కనీసం 33 శాతం పంట నష్టపోతే సహాయం ఇస్తారు. మిర్చికి తామరపురుగు సోకడంతో దిగుబడి నష్టం వాటిల్లింది. కేంద్రం తామర పురుగును విపత్తుగా పరిగణించట్లేదు. అందువల్ల కేంద్రంతో సంబంధం లేకుండా రాష్ట్రమే ప్రత్యేకంగా తన నిధులతో ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాల్సి ఉంది. కాగా ఇన్‌పుట్ సబ్సిడీపైనా కేంద్రానికి విజ్ఞాపన పంపామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ రెండు రకాల విజ్ఞాపనలు ప్రస్తుతం కేంద్రం వద్ద మూలుగుతున్నాయి.ఖరీఫ్‌లో రికార్డు స్థాయిలో 4.60 లక్షల ఎకరాల్లో మిర్చి సాగైంది. ఐదు జిల్లాల్లో గణనీయంగా సాగైంది. దాదాపు రెండు లక్షల ఎకరాల్లో పూర్తిగా పంట తుడిచిపెట్టుకుపోగా, మరో లక్ష ఎకరాల్లో ఎకరాకు రెండు, మూడు క్వింటాళ్లు రావడం కనాకష్టమైంది. ఎకరానికి రైతులు రూ.లక్ష వరకు పెట్టుబడి పెట్టారు. కౌలు రైతులకు మరో రూ.50 వేలు అదనం. పెట్టుబడి నష్టం తక్కువలో తక్కువ రూ.2-3 వేల కోట్లపైమాటే. పంటను నిలుపుకునేందుకు చాలా చోట్ల మందులు కొడుతుండటంతో ఖర్చు ఇంకా పెరుగుతోంది. కనీసం ఎకరాకు రూ.లక్ష పరిహారం అడుగుతున్నారు. అధికారులు తమ పొలాలు దర్శించి పరిహారం కోసం పేర్లు రాస్తారని చాలా చోట్ల రైతులు ఎదురు చూస్తున్నారు.

## సమ్మె అడుగులు...

గుంటూరు, జనవరి 31, (న్యూస్ పల్స్)ఆంధ్రప్రదేశ్ లో ఉద్యోగుల సమ్మె అనివార్యంగా కన్పిస్తుంది. ప్రభుత్వం, ఉద్యోగుల మధ్య ప్రతిష్టంభన ఏర్పడటంతో ఇక సమ్మె దిశగానే ఉద్యోగులు ప్రయాణిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్లను తాము తీర్చామని ప్రభుత్వం వాదిస్తుంది. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోగా జీతాల్లో కోత పెట్టిందని ఉద్యోగ సంఘాలు చెబుతున్నాయి. పీఆర్సీ పై విడుదల చేసిన జీవోను రద్దు చేస్తేనే చర్చలకు వస్తామని ఉద్యోగ సంఘాలు చెబుతున్నాయి. చర్చలకు వస్తేనే సమస్య పరిష్కారం అవుతుందని ప్రభుత్వం చెబుతోంది.దీంతో ఇటు ప్రభుత్వం, అటు ఉద్యోగులు పట్టుదలకు పోతున్నట్లే కన్పిస్తుంది. సమ్మెకు ఇంకా ఎంతో సమయం లేదు. వచ్చే నెల 6వ తేదీ అర్థరాత్రి నుంచి ఉద్యోగులు సమ్మెకు వెళ్లనున్నారు. ఈలోగా సమస్యకు ఒక పరిష్కారం దొరుకుంతుందన్న నమ్మకం లేదు. ఉద్యోగులు మాత్రం సమ్మెకు సమాయత్తమవుతున్నారు. ప్రభుత్వం కూడా చూస్తుంటే సమ్మె జరిగితే ఏం చేయాలన్న దానిపై ప్రత్యామ్నాయ మార్గాలను చూస్తుంది. ఎవరికి నష్టం? నిజానికి ఉద్యోగులు సమ్మెకు వెళితే ప్రభుత్వానికి నష్టం జరిగే మాట అటుంచి ఇప్పుడున్న పరిస్థితుల్లో తమ డిమాండ్లను నెరవేర్చుకునే అవకాశాలు మాత్రం లేవు. వందల కోట్ల భారాన్ని ప్రభుత్వం భరించేందుకు సిద్ధంగా లేదు. ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు? అంటూ ఉద్యోగ సంఘాలు సమ్మెకు సై అంటున్నాయి. గతంలోనూ సమ్మె చేసి తమ డిమాండ్లను నెరవేర్చుకున్నామన్న విషయాన్ని వారు గుర్తు చేస్తున్నారు. తొలిదశలో ఉద్యోగ సంఘాల నేతలు కొంత మెతక వైఖరిని అవలంబించినా ఉద్యోగుల నుంచి వచ్చిన వత్తిడికి ఆయన తలొగ్గక తప్పలేదు.కానీ ప్రభుత్వం మాత్రం సమ్మె పై సీరియస్ అయ్యే అవకాశాలున్నాయి. ఎస్మా వంటి అస్త్రాలతో పాటు మరిన్ని కఠిన చర్యలు తీసుకోవాలన్నది ప్రభుత్వం ఆలోచనగా ఉంది. కరోనా తీవ్రత, ఆర్థిక పరిస్థితి బాగా లేని సమయంలో ఉద్యోగులు సమ్మెకు దిగడం పై ముఖ్యమంత్రి జగన్ ఆగ్రహంతో ఉన్నారని తెలిసింది. ప్రభుత్వంతో పాటు ప్రజలను ఇబ్బంది పెట్టే ఈ సమ్మెలను ఎవరూ హర్షించరన్న ధోరణితో ఉన్నారు. మొత్తం మీద ఇరు వర్గాలు పట్టుదలతోనే ఉన్నాయి.

## రైల్వే స్టేషన్ లో మాజీమేయర్ అరెస్టు

గుంతకల్లు జనవరి 31, (న్యూస్ పల్స్) తెలుగుదేశం పార్టీ రాష్ట్రనీలో తలపెట్టిన నారీ దీక్షకు విజయవాడకు ప్రశాంతి ఎక్స్ప్రెస్ రైలులో వెళ్తున్న అనంతపురం మాజీ మేయర్ మదమంచి స్వరూప ను గుంతకల్లు ఒకటవ పట్టణ పోలీసులు రైల్వే స్టేషన్ లో అదుపులోకి తీసుకున్నారు. ఆమెను అడుగడుగునా అడ్డ గించిన పోలీసులు ఎట్టకేలకు గుంతకల్లు రైల్వే స్టేషన్లో రైల్లో నుంచి బలవంతంగా ఆమెను కిందకు దింపారు. అనంతరం ఆమెను ప్లాట్ ఫామ్ కి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మీడియా తో మాట్లాడుతూ మహిళలకు వైసీపీ ప్రభుత్వం లో రక్షణ కరువైందని చిన్నారుల నుంచి వృద్ధుల వరకూ రక్షణ లేదన్నారు. విజయవాడలో చిన్నారిపై జరిగిన అత్యాచారానికి మహిళలు గళం విప్పకుండా పోలీసులు అడ్డుకోవడం చాలా దారుణంగా ఉందన్నారు. మహిళలపై అత్యాచారాలు దాడులకు నిరసనగా నారీ దీక్షను అడ్డుకోవడానికి పోలీసులు సహకరించక పోవడం అన్యాయం అన్నారు. దాదాపు గంట పాటు గుంతకల్లు రైల్వే స్టేషన్ లో ఏమి జరగబోతుందో తెలియక ఆందోళనకు గురైన ప్రయాణికులు విజయవాడ వెళ్తున్న మరి కొంత మందిని బలవంతంగా అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల అనుచిత తీరుపై మదమంచి స్వరూప అభ్యంతరం వ్యక్తం చేశారు. గుంతకల్లు కు చెందిన టీడీపీ నాయకులు రైల్వే స్టేషన్ కు వచ్చి ఆమెను పరామర్శించారు.

## జీతాలు ఎలా...

విజయవాడ, జనవరి 31, (న్యూస్ పల్స్)ఏపీలో పీఆర్సీ వ్యవహారంలో చిక్కుముడులు వీడకపోవడంతో జనవరి నెల జీతాల పరిస్థితిపై ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికీ ప్రాసెస్ కాని జీతాలు, పెన్షన్ల బిల్లులను ప్రాసెస్ చేసే బాధ్యతను డీడీఓలకంటే పైస్థాయి అధికారులకు అప్పగించారు. ఎలాగైనా జీతాల ప్రక్రియ పూర్తిచేయాలని ఆదేశాలు రావడంతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు.ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు వివిధ జిల్లాల కలెక్టర్లు. జీతాల బిల్లులు ప్రాసెస్ కాకుంటే ప్రత్యామ్నాయాలు చూడాలన్న ప్రభుత్వం ఆదేశాల మేరకు డీడీఓలకంటే పై స్థాయి అధికారులకు బాధ్యతల అప్పగించారు. సర్వీస్ రిజిస్టర్ అందుబాటులో లేని కారణంగా జీతాల బిల్లులను చెల్లింపులు చేయలేమని అశక్తతను వ్యక్తం చేస్తూ కొన్ని జిల్లాల్లో ట్రెజరీ అధికారులకు లేఖలు రాశారు ఉన్నతాధికారులు.కొత్త పీఆర్సీ ప్రకారం జీతాలు వద్దంటూ చాలా మంది ఉద్యోగులు రిక్వెస్ట్ లెటర్లు పెడుతున్నారన్న విషయాన్ని లేఖల్లో స్పష్టం చేస్తోన్న అధికారులు. కొన్ని చోట్ల ఆదివారం పూట కూడా కార్యాలయాలకు వచ్చి బిల్లులను ప్రాసెస్ చేశారు ఉద్యోగులు. ప్రాసెస్ కాని బిల్లుల విషయంలో అధికారాలను బదలాయిస్తూ ఉత్తర్వులిచ్చారు కలెక్టర్లు. ఈ నెల జీతాలు ఎలా వస్తాయోనని ఉద్యోగులు చూస్తున్నారు.

## ఎయిర్ పోర్టు మ్యాప్ కు సిద్ధం

ఒంగోలు, జనవరి 31, (న్యూస్ పల్స్)ప్రకాశం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు ప్రక్రియ వేగ వంతమైంది. కలెక్టర్, ఆర్డీవో ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు 1000 ఎకరాల భూములను గుర్తించడానికి వారం రోజుల నుంచి కసరత్తు చేస్తున్నారు. అద్దంకి మండలంలోని తిమ్మాయపాలెం, అద్దంకి ప్రాంతాల్లో తహసీల్దార్ జే ప్రభాకర్‌రావు పర్యవేక్షణలో అనుకూలమైన భూములను గుర్తించి, మ్యాప్‌ను సిద్ధం చేశారు. ఈ మ్యాప్‌ను శనివారం ఉన్నతాధికారులకు పంపారు. ప్రాథమికంగా అధికారులు సిద్ధం చేసిన నివేదిక ప్రకారం అద్దంకి లేదా తిమ్మాయపాలెం ప్రాంతంలో విమానాశ్రయం ఏర్పాటు కానుంది.అద్దంకి పట్టణంలోని మేదరమెట్ల?నార్కెట్‌పల్లి రాష్ట్రీయ రహదారిలో ధేనువకొండ పునరావాస కాలనీ బలరామకృష్ణపురం సమీపం నుంచి, కొరిశపాడు మండలంలోని బొడ్డువానిపాలెం గ్రామ పొలాలను పరిశీలించారు. ఇక్కడ 1600 ఎకరాల భూమి విమానాశ్రయం ఏర్పాటుకు అనుకూలంగా ఉంటుందని గుర్తించారు.అందులో 109 ఎకరాలు మాత్రమే ప్రభుత్వ భూమి ఉంది. ఇక్కడ విమానాశ్రయం ఏర్పాటుకు 1000 ఎకరాలు అవసరం కాగా ప్రభుత్వ భూమిపోను 900 ఎకరాల పట్టా భూములను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. మండలంలోని తిమ్మాయపాలెంలో కుంకుపాడు రోడ్డునుంచి, ఆంజనేయస్వామి విగ్రహం వద్ద నుంచి వెళ్లే డొంక మధ్యలోని 1,400 ఎకరాల భూమిని అధికారులు గుర్తించారు. ఇందులో 311 ఎకరాల డాటెడ్ ల్యాండ్‌తోపాటు, వాగులు, వంకలు, డొంకలకు సంబంధించిన ప్రభుత్వ భూమి ఉంది. అంటే అవసరమైన 1000 ఎకరాల భూమిలో ప్రభుత్వ భూమి పోను, 689 ఎకరాల ప్రైవేటు భూములు అవసరం అవుతాయని అధికారులు గుర్తించారు.

## కమల మొక్కలకు 300 కమలాలు

కాకినాడ, జనవరి 31, (న్యూస్ పల్స్)తూర్పు గోదావరి జిల్లా కడియంలోని ప్రముఖ నర్సరీలో ఓ క్రేజీ సీన్ కనిపించింది. ఆకులు కూడా కనిపించకుండా కాయలతో నిండుగా ఉన్న కమలా మొక్కలు నర్సరీలో సందడి చేస్తున్నాయి. విదేశాల్లోనే ఉండే ఈ మొక్కలు రెండు రోజుల క్రితం ఇక్కడకు చేరుకున్నాయి. చెట్టుపై నుంచి కింద వరకు కాయలతోనే నిండి ఉన్నాయి. రవాణా ఖర్చులు కలిపి ఇక్కడకు రావడానికి ఒక్కొక్క మొక్కకు దాదాపు 20 వేలు ఖర్చు అయిందట. అలాగని వీటిని అమ్మడానికి ప్రత్యేకంగా తీసుకొచ్చింది కాదు. ఈనెల 22వ తేదీ నుంచి మూడు రోజుల పాటు రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో జరగాల్సిన నర్సరీ మేళాలో ప్రత్యేక ఆకర్షణంగా ఉండేందుకు ఈ నాలుగు మొక్కలను బుక్ చేసుకున్నారు నర్సరీ యజమాని. అయితే కోవిడ్ కారణంగా అధికారులు అనుమతి ఇవ్వకపోవడంతో నర్సరీ మేళా నిలిచిపోయిన సంగతి తెలిసిందే. అలాగే ఈ మొక్కలు వేరే దేశం నుండి ఓడలో రావడం కూడా జాప్యం జరిగి రెండు రోజుల క్రితమే ఇక్కడకు చేరుకున్నాయి. ఈ అరుదైన మొక్కలు మన దేశానికి రావడం ఇదే ప్రథమమని తెలుస్తుంది. అయితే ఈ మొక్కలు తీసుకొచ్చిన రైతు పేరు చెప్పడానికి ఇష్టపడటం లేదు. అదేమని అడిగితే ఈ కాయలు ఎక్కడో కాచినవని.. వచ్చే సీజన్‌లో తన నర్సరీలో ఇదే విధంగా కాపు కాయించి తన నర్సరీ ప్రత్యేకతను తెలియజేస్తామని ఆ రైతు ధీమా వ్యక్తం చేశారు.

## ఏడేళ్ల తర్వాత బస్సులు

విజయనగరం, జనవరి 31, (న్యూస్ పల్స్) విశాఖ ఏజెన్సీలో ఆ రూట్లో ఏడేళ్ల తర్వాత మళ్లీ బస్సు సర్వీసులు అందుబాటులో వచ్చింది. జీ. మాడుగుల మండలం మారుమూల గ్రామం గెమ్మెలి కి గత కొన్ని ఏళ్లుగా బస్సు సర్వీస్ నిలిచిపోయింది. మావోయిస్టుల ప్రాబల్యం నేపథ్యంలో బస్సు సర్వీసును అధికారులు నిలిపివేశారు. ఆ తర్వాత కాలంలో మావోయిస్టు ప్రాబల్యం తగ్గినా బస్సు సర్వీసును పునరుద్ధరించాలని. దీంతో పాడేరు తోపాటు మండల కేంద్రాలకు వెళ్లాల్సిన గిరిజనులు తీవ్ర అవస్థలు పడే వారు. సంతలో సరుకులు కొని ఎందుకు వెళ్లాలన్న.. అత్యవసర ప్రయాణం చేయాలన్నా.. బస్సు సర్వీస్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. తమ గ్రామాలకు బస్సు సర్వీసులు కల్పించండి అంటూ గత కొంతకాలంగా ఆయా గ్రామాల గిరిజనులు అధికారుల చుట్టూ తిరుగుతున్నారు.ఎమ్మెల్యే దృష్టికి సమస్య రావడంతో.. గిరిజనుల అభ్యర్థనతో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి చొరవ చూపారు. ఆర్టీసీ అధికారులను ఒప్పించి ఏళ్ల తర్వాత బస్సును మళ్ళీ పునరుద్ధరించారు. పాడేరు నుంచి జి.మాడుగుల మండలం గెమ్మెలి కి ఆర్టీసీ బస్సు సర్వీసును ఎమ్మెల్యే ప్రారంభించారు. అంతేకాదు ఆర్టీసీ బస్సులో కూర్చుని గిరిజనులతో కొంత దూరం ప్రయాణించారు. గిరిజనులతో మాట్లాడారు. వారి సాధకబాధకాలు తెలుసుకున్నారు. ఏజెన్సీలో రోడ్డు సదుపాయం ఉన్న గ్రామాలకు మరిన్ని బస్సులు వేసేలా చర్యలు తీసుకుంటామన్నారు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి. తమ కష్టాలు తెలుసుకొని బస్సు సర్వీసును ప్రారంభించిన చేసిన ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు గిరిజనులు.



## 3 ఏళ్లవుతున్నా పాత కార్యవర్గమేనా

నెల్లూరు, జనవరి 31, (న్యూస్ పల్స్)జగన్ అధికారంలోకి వచ్చి మూడేళ్లవుతుంది. మూడేళ్లు పాలనపైనే జగన్ దృష్టి పెట్టారు. సంక్షేమ పథకాలు అమలు చేయడంపైనే జగన్ ఎక్కువగా కాన్సన్ ట్రేట్ చేశారు. తాను పాదయాత్రలో ఇచ్చిన హామీలు, మ్యానిఫేస్టోలో పెట్టిన అంశాలు అమలు చేయడానికే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. అందులో తప్పులేదు. ఇప్పటికే 90 శాతం హామీలను నెరవేర్చానని చెప్పుకునే వీలు జగన్ కు కలిగింది. ఏదో పథకం ద్వారా లబ్దిదారులకు నగదును అందచేస్తూనే ఉన్నారు. కానీ మూడేళ్ల నుంచి పార్టీని పూర్తిగా పక్కన పెట్టేశారు. జిల్లాల్లో అసలు కార్యవర్గం ఉందా? అన్న సందేహం కలుగుతుంది. పార్టీ కార్యవర్గాన్ని మూడేళ్లవుతున్నా ఇంతవరకూ ప్రక్షాళన చేయలేదు. 2019 ఎన్నికలకు ముందు ఏ కార్యవర్గం ఉందో అదే నేటికీ కంటిన్యూ అవుతుంది. పోనీ పార్టీ నేతలు జగన్ జిల్లాల పర్యటనకు వస్తే తప్పించి ఎక్కడా వైసీపీకి సంబంధించిన కార్యక్రమాలు చేపట్టిన దాఖలాలు లేవు. ఆ తీరికే లేదా? మూడేళ్ల నుంచి కనీసం పార్టీని పట్టించుకునేంత సమయం లేదా? అన్న ప్రశ్న ఆ పార్టీ నేతల నుంచే వినపడుతుంది. పోనీ నియోజకవర్గాలు, జిల్లాల్లో పార్టీ నేతలు ఐక్యతగా ముందుకు సాగుతున్నారా? అంటే లేదనే చెప్పాలి. దాదాపు వంద నియోజకవర్గాల్లో వైసీపీ నేతల మధ్య ఆధిపత్య పోరు నడుస్తుంది. ప్రభుత్వ పదవులు కొందరికి లభించడం, మరికొందరికి దక్కకపోవడంతో సహజంగా అసంతృప్తి తలెత్తుతోంది. మూడేళ్ల నుంచి ప్లీనరీని కూడా వైసీపీ నిర్వహించడం లేదు. దీంతో జగన్ పార్టీ క్యాడర్ కు మూడేళ్ల నుంచి కన్పించడం లేదు. ఇప్పుడు ఇరవై ఆరు జిల్లాలు అయ్యాయి. ఈ జిల్లాలతో పాటు పార్టీ రాష్ట్ర కార్యవర్గాన్ని కూడా నియమించాల్సి ఉంది. ఇదేమీ పట్టనట్లువ జగన్ తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో సమీక్షలు చేసుకుంటున్నారు. కనీసం పార్టీ పరిస్థితిపై ఒక్కసారి సమీక్ష చేసి ఉంటే బాగుండేదని పలువురు సీనియర్ నేతలు సయితం అభిప్రాయపడుతున్నారు. పొరుగు రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీఆర్ఎస్ సయితం పార్టీపై దృష్టి పెట్టిన విషయాన్ని కొందరు గుర్తు చేస్తున్నారు. ఇప్పటికైనా పార్టీని, క్యాడర్ ను జగన్ పట్టించుకోకుంటే వచ్చే ఎన్నికల్లో లెక్కలు మారతాయన్న కామెంట్స్ సొంత పార్టీ నుంచే వినిపిస్తున్నాయి.

## బిల్ కలెక్టర్ ఆత్మహత్యాయత్నం

అనంతపురం జనవరి 31, (న్యూస్ పల్స్) పంచాయతీ ఈవో వేధింపులు తాళలేక బిల్ కలెక్టర్ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన కనేకల్ గ్రామ పంచాయతీలో చోటుచేసుకుంది. అనంతపురం జిల్లా కనేకల్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జరుగుతున్న సమయంలో బిల్ కలెక్టర్ ఇబ్రహీం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈవో తరచూ వేధించడం వల్లే ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు బాధితుడి బంధువులు ఆరోపిస్తున్నారు. బిల్ కలెక్టర్ ఇబ్రహీం కు వ్యతిరేకంగా సి ఈ ఓ కు పంచాయతీ సెక్రెటరీ చంద్రశేఖర్ ఫిర్యాదు చేశారని దీంతో సీఈవో అతని కార్యాలయానికి పిలిపించి మందలించాడు. ఇబ్రహీం గత 25 సంవత్సరాలుగా పంచాయతీ కార్యాలయంలో బిల్ కలెక్టర్ గా పని చేస్తున్నాడు.ప్రొబేషన్ డిక్లరేషన్ అయ్యింది. కానీ అధికారులు సర్వీస్ రికార్డులో నమోదు చేయలేదు. అధికారులు ఏదో ఒక సాకుతో తనను వేధిస్తున్నారని మనస్తాపం చెంది పురుగులు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు పరిస్థితి విషమంగా ఉండటంతో ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తనపై అధికారులు లేనిపోని ఆరోపణలు చేస్తూ ఇక్కడి నుంచి బదిలీ చేయాలని ఈవో రాజకీయ నాయకులు చూస్తున్నారని బాధితుడు ఆరోపిస్తున్నారు

## భార్యపై హత్యాయత్నం

కర్నూలు జనవరి 31, (న్యూస్ పల్స్)కర్నూలు జిల్లా పాణ్యం మండలం కొణిదేడు గ్రామంలో దారుణం చోటుచేసుకుంది.భార్య పై అనుమానం తో భర్త దాడి చేసి పురుగుల మందు తాగించి హత్య చేయ్యడానికి ప్రయత్నించిన ఘటన గ్రామంలో తీవ్ర కలకలం రేపింది. భార్య పై తల్లితో కలిసి భర్త దాడి చేయడంతో భార్య సరస్వతి కి గాయాలయ్యాయి.దాడి ఘటన ను చూసి ఇంట్లో పిల్లలు కేకలు వేయ్యడంతో భర్త,అత్త ఇద్దరు పరారయ్యారు.అపస్మారక స్దితిలో ఉన్న వివాహితను స్థానికులు నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఘటనపై పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కర్నూలు జిల్లా పాణ్యం మండలం కొనిదెడు గ్రామానికి చెందిన వెంకటసుబ్బన్న కు నంద్యాల కు చెందిన సరస్వతి తో 16 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఒక కుమారుడు, ఒక కూతురు ఉన్నారు.పెళ్ళయినప్పటి నుండి భార్య సరస్వతి ని భర్త వెంకట సుబ్బన్న అనుమానం తో వెదిస్తూ ఉండేవాడు. అదే క్రమంలో భార్య మీద అనుమానం తో భర్త వెంకట సుబ్బన్న,అత్త ఆదిలక్ష్మి ఇద్దరు కలిసి గొంతుకు బట్టకట్టి పురుగుల మందు నోట్లో పోసి హత్య చేసేందుకు ప్రయత్నించారని బాధిత మహిళ ఆరోపించింది.అదే సమయంలో ఇంట్లో ఉన్న పిల్లలు కేకలు వేయడంతో భర్త,అత్త లు పరారయ్యారు. అపస్మారక స్థితిలో ఉన్న వివాహిత ను స్థానికులు చికిత్స కోసం నంద్యా ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఏకాంతంగా రథ సప్తమి

తిరుమల, జనవరి 31, (న్యూస్ పల్స్)దేశ వ్యాప్తంగా కరోనా థర్డ్ వేవ్ విజృంభిస్తున్న వేళ ప్రముఖ పుణ్య క్షేత్రాలపై ఎఫెక్ట్ పడింది. తిరుమల తిరుపతి లో జరిగే రథ సప్తమి వేడుకలను కరోనా నిబంధనలను పాటిస్తూ వేడుకలను నిర్నివహించడానికి టీటీడీ సిద్ధమవుతోంది. అయితే టీటీడీ చరిత్రలో తొలిసారిగా ఏకాంతంగా రథ సప్తమి వేడుకలు నిర్వహించనున్నారు. కోవిడ్ ఉధృతి కారణంగా రథ సప్తమి వేడుకలను ఏకాంతంగా జరపాలని టీటీడీ నిర్ణయం తీసుకుంది. ఫిబ్రవరి 8న రథ సప్తమి రోజు వాహన సేవలను శ్రీవారి ఆలయంలో ఏకాంతంగా నిర్వహించనున్నామని టిటిడీ అధికారులు ప్రకటించారు.గత ఏడాది ఆలయం బయటే వాహన సేవలు ఊరేగింపు నిర్వహించిన టీటీడీ.. ఈ సారి ఏకాంతంగా స్వామివారికి వాహన సేవలను నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 8వ తేదీన శ్రీవారు సప్తవాహనాల్లో మాడ వీధుల్లో ఊరేగనున్నారు. రథ సప్తమి వేడుకలు ఆ రోజు ఉదయం సూర్యప్రభ వాహనసేవతో ప్రారంభమై చిన్నశేష వాహనం, గరుడ వాహన సేవ, హనుమంత వాహనసేవ , కల్పవృక్ష వాహన సేవ , సర్వభూపాల వాహనం, చంద్రప్రభ వాహనం ఉరేగింపుతో రథసప్తమి వేడుకలు ముగుస్తాయి.

## నంద్యాల జిల్లా చేసినందుకు సీయం జగన్ మోహన్ రెడ్డి కి కౌన్సిలర్ల తరుపున ధన్యవాలు




నంద్యాల జనవరి 31, (న్యూస్ పల్స్) నంద్యాల పట్టణంలో కోవిడ్ విస్తరిస్తున్న సమయంలో నంద్యాల పట్టణంలోని అన్ని వార్డుల కౌన్సిలర్లు వారివారి వార్డులలో కోవిడ్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కలిగించాలని నంద్యాల పురపాలక సంఘ చైర్ పర్సన్ షేక్ మాబున్నిషా కోరారు. అలాగే నంద్యాల పురపాలక సంఘాన్ని అభివృద్ధి వైపు నడిపిద్దాం అని అన్నారు. సోమవారం నంద్యాల మునిసిపల్ కౌన్సిల్ సమీక్ష సమావేశ భవనంలో నంద్యాల పురపాలక సంఘ చైర్మన్. షేక్ మాబున్నిషా. కౌన్సిల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్షా సమావేశంలో నంద్యాల పురపాలక సంఘ వైస్ చైర్మన్ లు గంగిశెట్టి నాగ వెంకట శ్రీధర్. పాంషావలి .మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్. మున్సిపల్ ఇంజనీర్ రమణ. డిఈ. విజయ భారతి రెడ్డి. మున్సిపల్ కార్యాలయ సిబ్బంది

**చైర్ పర్సన్ షేక్ మహబున్నిసా**

మున్సిపల్ కోఆప్షన్ మెంబర్లు మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.నంద్యాల పురపాలక సంఘ చైర్ పర్సన్ షేక్ మాబునిషా మాట్లాడుతూ నంద్యాల ను కొత్త జిల్లాగా ఎంపిక చేస్తున్నందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కు నంద్యాల కౌన్సిల్ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అని అన్నారు. సమావేశం నందు అజండా లోని అంశాలన్నిటికీ ఆమోదముద్ర వేయడం జరిగిందని తెలిపారు . జరిగిన సమావేశంలో కొంతమంది కౌన్సిలర్లు . దేశం సులోచన. అబ్దుల్ . కో ఆప్షన్ మెంబర్. సుబ్రమణ్యం. తదితరులు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో . మురుగు కాల్వలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని ఎందుకంటే ప్రస్తుత పరిస్థితుల్లో డెంగ్యూ .కోవిడ్ వ్యాధులు ప్రబలుతూనే ఉన్నాయని చెప్పారు. వీటి పై చర్యలు తీసుకోవాలని కోరారు. కౌన్సిలర్ శ్యామ్ సుందర్ లాల్ మాట్లాడుతూ నంద్యాల పట్టణాన్ని జిల్లాగా ఏర్పాటు చేస్తున్నందుకు ముఖ్యమంత్రి కి హృదయపూర్వక కృతజ్ఞతలు అన్నారు. నంద్యాల పట్టణం లోని ఆర్యవైశ్యులు నంద్యాల పట్టణానికి ప్రజల సౌకర్యార్థం విద్యార్థుల శ్రేయస్సుకోసం 1500 కోట్ల రూపాయల విలువ చేసే. స్థిరాస్తులను ఇచ్చారు అలాంటి మహానుభావుల పేర్లను జిల్లాగా నామకరణం చేస్తే బాగుంటుందని అభిప్రాయాన్ని కౌన్సిల్ కి తెలియజేశారు. ఇంకా కొంత మంది కౌన్సిలర్లు మాట్లాడుతూ నంద్యాల పురపాలక సంఘం లో పారిశుధ్య కార్మికులను ఇంకా అధిక సంఖ్యలో పెంచాలని కోరారు. పట్టణంలో ఉదయం .సాయంకాల.సమయంలో ఫాగింగ్ చేయించాలని కోరారు.

## హరినామస్మరణతో కష్టాలు దూరం

తిరుమల జనవరి 31, మానవ జీవితం సమస్యల వలయమని, వీటి నుండి బయటపడాలంటే హరినామస్మరణ ఒక్కటే మార్గమని బెంగళూరులోని కుక్కే సుబ్రమణ్య మఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యాప్రసన్నతీర్థ స్వామిజీ ఉద్ఘాటించారు. శ్రీవారి పరమభక్తుడు, కర్ణాటక సంగీత పితామహుడు అయిన శ్రీపురందరదాసుల ఆరాధన మహోత్సవాలు టిటిడి దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో సోమవారం తిరుమలలోని ఆస్థాన మండపంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ విద్యాప్రసన్నతీర్థ స్వామిజీ మంగళాశాసనాలు అందిస్తూ శ్రీవేంకటేశ్వరుడు శ్రీ వైకుంఠం నుండి తిరుమలపై కాలుమోపి సకల జీవరాశులను రక్షిస్తున్నారని అన్నారు. శ్రీ పురందరదాసులవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వచ్చిన ప్రతిసారి సహస్ర దళ సంకీర్తన రత్నాలతో స్వామివారి పాదపద్మాలను సేవించినట్లు తెలిపారు. శ్రీగిరి పర్వతానికి అధిపతి అయిన శ్రీనివాసుడిని సంకీర్తనలతో మేల్కొలిపే వారన్నారు. శ్రీవారి అనుగ్రహం కొరకు ఆకాశరాజు శ్రీ పద్మావతి అమ్మవారిని స్వామివారికి సమర్పించినట్లు, మనం సంకీర్తనలు, మంత్ర, స్తోత్ర పారాయణంతో శ్రీనివాసుడి అనుగ్రహం పొందవచ్చన్నారు. అనంతరం బెంగళూరులోని శ్రీ రాఘవేంద్రస్వామి మఠాధిపతి శ్రీ సువిద్యేంద్రతీర్థ స్వామిజీ అనుగ్రహ భాషణం చేస్తూ భగవంతుని చేరాలంటే ముందు ఆయన పరమభక్తుల అనుగ్రహం అవసరమని పురాణాలు పేర్కొంటున్నాయని, ఈ కోవకు చెందిన పరమ భక్తుడు శ్రీ పురందరదాసు అన్నారు. ఇలాంటి పరమ భక్తులను గౌరవిస్తూ జయంతి, వర్ధంతులను నిర్వహించడం ద్వారా భగవంతుడు సంతోషపడతారన్నారు. నేడు వేలాది మంది భక్తులు పురందరదాసు రచించిన లక్షలాది కీర్తనలు ఆలపిస్తూ

**శ్రీశ్రీశ్రీ విద్యాప్రసన్నతీర్థ స్వామిజీశ్రీ**
**పురందరదాసుల అరాధనా మహోత్సవాలు ప్రారంభం**

స్వామివారి కృపకు పాత్రులు అవుతున్నారని, ఇదే కలియుగంలో నామసంకీర్తనకున్న వైశిష్ట్యమన్నారు. శ్రీ పురందరదాసులవారు దాస పదాల ద్వారా అందరికీ అర్థమయ్యేలా సులువుగా భగవంతుని తత్వాన్ని, శరణాగతి విధానాన్ని తెలియజేశారని వివరించారు. టిటిడి దాససాహిత్య ప్రాజెక్టు ప్రత్యేకాధికారి ఆనందతీర్థాచార్యులు మాట్లాడుతూ 4.75 లక్షల సంకీర్తనలు రచించడం దైవాంశ సంభూతుడు, సాక్షాత్తు నారద స్వరూపులైన శ్రీ పురందరదాసుకే సాధ్యమైందని తెలిపారు. పురందరదాసు కీర్తనలు యావత్తూ లోకోక్తులేనన్నారు. మానవాళికి పురందరదాసు జీవితసారవే ఆదర్శప్రాయమన్నారు. అనంతరం స్వామిజీని శాలువ, శ్రీవారి ప్రసాదంతో సన్మానించారు. అంతకుముందు ఉదయం సుప్రభాతం, ధ్యానం, సామూహిక భజన, నగర సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు దాస సంకీర్తనలను భజన మండళ్ల సభ్యులు చక్కగా ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుండి పలువురు భజన మండళ్ల సభ్యులు పాల్గొన్నారు.ఫిబ్రవరి 1న వైభవోత్సవ మండపంలో సంకీర్తనాలాపన ఆరాధనోత్సవాల్లో రెండవ రోజైన ఫిబ్రవరి 1న మంగళవారం సాయంత్రం 6 గంటలకు శ్రీవారి ఆలయం వద్దగల వైభవోత్సవ మండపానికి శ్రీవారి ఉత్సవమూర్తులను వేంచేపు చేసి శ్రీ పురందరదాస సంకీర్తనల బృందగానం నిర్వహిస్తారు. ఫిబ్రవరి 2న తిరుమలలోని ఆస్థానమండపంలో భజన కార్యక్రమాలు, నగర సంకీర్తనం తదితర కార్యక్రమాలు చేపడతారు.


## వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్షా పథకం రీ సర్వే పనుల ను త్వరితగతిన పూర్తి చేయండి

మహానంది జనవరి 31 వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూ రక్షా పథకం రీ సర్వే పనుల ను త్వరితగతిన పూర్తి చేయాలని నంద్యాల సబ్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ సంబంధిత అధికారులను ఆదేశించారు .సోమవారం మహానంది మండలంలోని బసవాపురం గ్రామములో జరుగుతున్న వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూ రక్షా పథకం రీ సర్వే పనులను మరియు పీ ఓ ఎల్ ఆర్ దస్తావేజులను నంద్యాల సబ్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మహానంది మండలం తహసీల్దార్. జనార్ధన శెట్టి . మండల మరియు గ్రామ సర్వేయర్లతో కలిసి పరిశీలించారు. నంద్యాల సబ్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూ రక్షా పథకం లో భాగంగా ఈ కార్యక్రమాల యొక్క ప్రోగ్రెస్ కి సంబంధించిన రికార్డులను మరియు

**నంద్యాల సబ్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్**

క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించామన్నారు . సర్వే అనంతరం ప్రభుత్వం సరఫరా చేసిన హద్దు రాళ్లను పాతించాలని సంబంధిత అధికారులను ఆదేశించామన్నారు ప్రజలు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వచ్చిన అధికారులకు సహకరించి వివి భూములను రీ సర్వే చేయించుకోవాలన్నారు . రైతుల యొక్క అనుమానాలను నివృత్తి చేశారు ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ సర్వే నిర్వహించి సరిహద్దు రాళ్లను కూడా ఉచితంగా ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ సర్వే పై భూ యజమానులు ఎలాంటి అపోహాలు ఉంచుకో వద్దని సబ్ కలెక్టర్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మహానంది మండల తాహసిల్దార్ జనార్ధన శెట్టి. తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది. మండల సర్వేయర్ మరియు గ్రామ సర్వేయర్లు తదితరులు హాజరయ్యారు.

## మార్చి 28 నుంచి నరసింహస్వామి దర్శనాలు



నల్గొండ, జనవరి 31, (న్యూస్ పల్స్)దాదాపు 70 నెలలుగా లక్ష్మీ నరసింహస్వామి కొలువుదీరిన యాదగిరిగుట్ట బాలాలయానికి ఇక సెలవు పలకబోతున్నారు. పునర్నిర్మితమైన యాదాద్రి ప్రధాన దేవాలయం ప్రారంభం కావటానికి ముందే ప్రస్తుతం స్వామి వారు దర్శనమిస్తున్న బాలాలయాన్ని మూసేయనున్నట్టు సమాచారం. మార్చి 28న మహా సుదర్శనయాగం పూర్తి అవుతూనే యాదాద్రి కొత్త దేవాలయంలోకి స్వామి వారి ఉత్సవ, పూజా మూర్తులు వేంచేయనున్నారు. ఆ రోజు సాయంత్రం నుంచే కొత్త దేవాలయంలో స్వామివారు దర్శనమిచ్చేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే అంతకు వారం ముందే బాలాలయ సేవలను ముగించాలని భావిస్తున్నారు. అత్యద్భుతంగా, రాతి నిర్మాణంగా రూపుదిద్దుకున్న ప్రధాన దేవాలయాన్ని ప్రారంభించే కార్యక్రమాన్ని ఆగమశాస్త్ర పద్ధతిలో అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. సమీపంలోని గండి చెరువు వద్ద 75 ఎకరాల స్థలంలో 1,008 హోమగుండాలతో 6 వేల మంది రుత్విక్కుల సమక్షంలో మహా సుదర్శనయాగాన్ని నిర్వహించనున్నారు. ఈ హోమం మార్చి 21న ప్రారంభమై 28 వరకు కొనసాగుతుంది. ఈ హోమాన్ని నిత్యం లక్ష మంది చొప్పున భక్తులు దర్శిస్తారని దేవాదాయ శాఖ ఇప్పటికే అంచనా వేసింది. ఇంత ఘనంగా నిర్వహించటం, భక్తులు ఇక్కడికే వస్తున్న నేపథ్యంలో, బాలాలయంలోని స్వామివారిని కూడా ఈ హోమశాల వద్దనే ప్రతిష్టించాలని భావిస్తున్నారు.మార్చి 21 నుంచి యాగసమాప్తి అయ్యే 28 ఉదయం వరకు ఇక్కడే స్వామివారి దర్శనాలు జరిగేలా ప్రణాళిక సిద్ధం చేసినట్టు సమాచారం. దీనికి సంబంధించి ఇప్పటికే చిన జీయర్ స్వామితో చర్చించారు. ఆయన అంగీకారం తెలిపిన తర్వాత దీనిపై ప్రకటన చేయాలని నిర్ణయించినట్లు ఓ ఉన్నతాధికారి తెలిపారు. అదే సమయంలో ఇతరత్రా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటే ప్రస్తుత బాలాలయాన్ని అలాగే నిర్వహించాలని భావిస్తున్నారు. త్వరలో దీనిపై అధికారిక ప్రకటన రానుంది. దేవాలయ జీర్ణోద్ధరణ సమయంలో బాలా లయాన్ని నిర్మించి ప్రధాన ఆలయంలోని మూల విరాట్టు రూపానికి ప్రాణప్రతిష్ట చేసి అందులో ప్రతిష్టించటం ఆనవాయితీ. ఉత్సవమూర్తులను కూడా అందులోనే ప్రతిష్టించి యథాప్రకారం నిత్య కైంకర్యాలు నిర్వహిస్తారు. దేవాలయ జీర్ణో ద్ధరణ పూర్తయిన తర్వాత, కొత్తగా నిర్మించిన గర్భాలయంలోకి దేవేరులను తరలిస్తారు. యాదాద్రి జీర్ణోద్ధరణ పనులు 2016లో ప్రారంభమయ్యాయి. ప్రధాన దేవాలయం వద్ద పనులు ప్రారంభించే సమయానికి బాలాలయాన్ని ఏర్పాటు చేశారు.దేవాలయానికి కాస్త దిగువన ప్రధాన ఆలయ గర్భాలయాన్ని తలపించే రీతిలో తాత్కాలిక పద్ధతిలో దీన్ని నిర్మించారు. అదే సంవత్సరం ఏప్రిల్ 21న అందులో స్వామివారికి ప్రాణప్రతిష్ట చేశారు. అప్పట్నుంచీ ఆరేళ్ల సుదీర్ఘ కాలం పాటు బాలాలయమే యాదగిరీశుడి నిలయంగా మారి భక్తులకు దర్శనభాగ్యం కల్పించటం విశేషం.

## కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయం దగ్గర ఉద్రిక్తత

కందుకూరు జనవరి 31, (న్యూస్ పల్స్) ప్రకాశంజిల్లాలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న ధర్నా కార్యక్రమంలో యాదవ జేఏసీ అధ్యక్షుడు మిరియం శ్రీనివాసరావు ఆత్మహత్యాయత్నం చేశాడు. ఒంటిమీద పెట్రోలు పోసుకుని నిరసన తెలియజేశారు. అనంతరం పోలీసులు అడ్డుకుని పెట్రోలు డబ్బాని లాక్కుని అదుపులోకి తీసుకున్నారు.

## ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ వ్యాఖ్యాలను ఖండించిన ఐకాస

నర్సాపురం జనవరి 31, (న్యూస్ పల్స్) పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం జిల్లా కేంద్రంగా ఉండాలన్నా లక్ష్యంతో నరసాపురం నియోజక వర్గ ప్రజలు ఉద్యమాలు చేస్తుంటే భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ నర్సాపురం ప్రజలు ఉద్యమాలు కామెడీగా ఉన్నాయి అని కామెంట్ చేయడాన్ని ఖండిస్తూ నరసాపురం అఖిలపక్ష జేఏసీ కన్వీనర్ నెక్కంటి సుబ్బారావు. కో కన్వీనర్ పొత్తూరు రామరాజు. ప్రెస్ ఇంచార్జ్ కోటిపల్లి సురేష్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ నిన్న మాట్లాడిన నర్సాపురం ప్రజలు చేస్తున్న ఉద్యమాలు కామెడీగా ఉన్నాయని అని మాట్లాడడం సమంజసం కాదని ఆయన పొలిటికల్ ఇమేజ్ కోసం నర్సాపురం ప్రజలను కించపరిచే విధంగా మాట్లాడుతున్నారని. కాబట్టి ఆయన కామెడీ విషయాలు మాట్లాడటం సరికాదని. నర్సాపురం ఆయన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని. ఆయన నరసాపురం ప్రజలకు క్షమాపణ చెప్పాలని అఖిలపక్ష జేఏసీ హెచ్చరిస్తున్నా మని అన్నారు.ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ ఇలపకుర్తి ప్రకాష్. కోటిపల్లి వెంకటేశ్వరరావు. తదితర నాయకులు పాల్గొన్నారు.

## వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 'స్పందన' కార్యక్రమం

**పాల్గోన్నజిల్లా ఎస్.పి కే.కే.ఎన్.అన్బురాజన్**

కడప జనవరి 31, (న్యూస్ పల్స్) ఫిర్యాదుదారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి ఫిర్యాదులపై తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు జిల్లా ఎస్.పి అన్బురాజన్ ఆదేశించారు. ఫిర్యాదు దారులు సమీప వార్డు, గ్రామ సచివాలయాల్లో ని మహిళా పోలీసు కు ఫిర్యాదులు అందచేయాలని సూచించారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉన్న ఫిర్యాదు దారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదుదారుల సమస్యలను నిర్ణీత సమయంలో విచారించి పరిష్కరిస్తామని ఎస్.పి భరోసా ఇచ్చారు. జిల్లాలోని ఫిర్యాదుదారులు 'స్పందన' ఫిర్యాదులను వారి వారి వార్డు, గ్రామ సచివాలయంలోని మహిళా పోలీసులకు అందచేయాలని, వారు ఫిర్యాదులను జిల్లా పోలీసు కార్యాలయానికి స్కాన్ చేసి పంపడం జరుగుతుందన్నారు. ఫిర్యాదులను సంబంధిత వార్డు, గ్రామ సచివాలయాల పరిధిలోని పోలీసు అధికారులు విచారించి న్యాయం చేస్తారని జిల్లా ఎస్.పి తెలిపారు. జిల్లాలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్.పి సూచించారు. 'కరోనా' వైరస్ తీవ్రత దృష్ట్యా వ్యయ ప్రయాసలకోర్చి జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేకుండా ఫిర్యాదు దారులకు మరింత చేరువయ్యేందుకు ఈ విధానం రూపొందించడం జరిగిందని ఎస్.పి తెలిపారు.

## భగ్గుమంటున్న యువత

**మంగళవారంనుండి రోడ్లపైకి వచ్చి తీవ్ర ఆందోళనలు**

అమరావతి జనవరి 31, (న్యూస్ పల్స్) ఉద్యోగుల పదవీవిరమణ వయసును 60 నుండి 62 ఏళ్ళకు పెంచుతూ ంఖ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల విద్యార్థి, యువజనుల్లో తీవ్ర ఆగ్రహావేశాలు మొదలయ్యాయి.. అసలే ఉద్యోగాలు, రిక్రూట్మెంట్లు లేక యువత అగమ్యగోచరంగా ఉంటే రాష్ట్రప్రభుత్వం ఇలాంటి అనాలోచిత నిర్ణయాన్ని అమలుచేయటం పట్ల తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది..అటు ఉద్యోగులతో పాటు విద్యార్థులు, చిన్నస్థాయి ప్రభుత్వ ఉద్యోగుల్లో కూడా తీవ్ర అసంతృప్తి రగిలింది..చదువుపూర్తయ్యాక మేమేం చేయాలని విద్యార్థిలోకం ప్రశ్నిస్తుంటే, ఏనాడో చదువు పూర్తిచేసి ఉద్యోగాలకోసం తాము ఏళ్ళతరబడి నిరీక్షిన్నామని యువత వాపోతున్నారు.. పదవీవిరమణ వయసును పెంచినందువల్ల తమకు ప్రమోషన్లు కూడా కరువైపోతాయని, ప్రమోషన్లు లేకుండానే రిటైరవ్వాల్సి వస్తుందని,క్లాస్-4 నుండి గ్రూప్-1 ఇంకా ఆపై అధికారులకు కూడా ఆందోళన కలిగిస్తొంది.. ఈ రోజు కార్యాచరణ ప్రణాళిక తయారుచేసిన తర్వాత రేపటినుండి తాముకూడా రోడ్లపైకి వచ్చి ఆందోళనలు ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల్ని రద్దు చేసే వరకు పోరాడతామని విద్యార్థి, యువజనవర్గాలు స్పష్టం చేశాయి.

## రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి

కడప జనవరి 31, (న్యూస్ పల్స్) కడప జిల్లా రైల్వేకోడూరు మండలం కొత్తపల్లిలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ప్రాణాలు కోల్పోయారు. రైల్వేకోడూరు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విశ్వనాథరెడ్డి తెలిపిన వివరాల మేరకు రామాపురం ఒడ్డుపల్లెకు చెందిన రాజేష్ కుటుంబ సభ్యులకు ఆరోగ్య పరీక్షలు చేయించాలని... తిరుపతి ఆస్పత్రికి తీసుకెళ్లి తిరిగి వస్తున్నారు. వస్తూ... వస్తూ అత్తమామలపై మమకారంతో ఓబులవారిపల్లెకు వెళ్లి అక్కడ సిద్ధమ్మ, గురువయ్యలను తీసుకుని రామాపురం ఒడ్డుపల్లెకు బయలుదేరారు. రాజేష్ నడుపుతున్న కారు అదుపుతప్పి.. కొత్తపల్లి రహదారి పక్కనున్న చెట్టును వేగంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న... రాజేష్ మామ గురవయ్య (45) భార్య తండ్రి, మరో మామ రామచంద్రయ్య (50), ఆరు నెలల కుమార్తె (ఇంకా పేరు పెట్టలేదు) అక్కడికక్కడే మరణించారు. వాహనంలో ఉన్న రాజేష్, భార్య అంజలి, అత్త సిద్ధమ్మ, బాబాయ్ సుబ్రహ్మణ్యం తీవ్రంగా గాయపడ్డారు. వీరిని తిరుపతి రుయాస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ సిద్ధమ్మ (40) మరణించారు. కువైట్‌కు వెళ్లడానికి గురవయ్యకు అన్ని రకాల అనుమతులు లభించాయి. త్వరలో వెళ్లాల్సి ఉంది. వాహనంలో చికిత్స పొందినట్లు రశీదులు, మందులు పడిఉండటాన్ని బట్టి ఆస్పత్రి కోసం తిరుపతి వెళ్లినట్లుందని పోలీసులు తెలిపారు. గాయపడినవారు స్పృహలో లేనందున ప్రమాదానికి ముందు... ఘటన పూర్తి వివరాలు తెలియరాలేదన్నారు.

# కౌతాళం ను కరువు మండలముగా ప్రకటించలని డిమాండ్




## నరేంద్ర మోడీ ప్రభుత్వం వంచన పై విద్రోహదినం పాటిస్తూ రాస్తారోకో

కౌతాళం జనవరి 31, ( విభారె) వ్యవసాయ సమస్యలు పరిష్కరించకుండా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్నదాతలకు చేసిన వంచన నిరసిస్తూ కౌతాళం లో అంబేద్కర్ సర్కిల్ నందు విద్రోహ దినం పాటిస్తూ రాస్తారోకో చేయడమైనది. అక్కడ జరిగిన రాస్తారోకో సభకు జగదీష్ అధ్యక్షతన వహించరూ. ఈ రాస్తారోకో ఉద్దేశించి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లయ్య మాట్లాడుతూ ఢిల్లీ సరిహద్దుల్లో ఏడాదిపాటు నిర్విరామంగా రైతన్నలు చేపట్టిన ఆందోళనలు లేవనెత్తిన వ్యవసాయ సమస్యలు పరిష్కరిస్తామని కేంద్ర ప్రభుత్వం గత ఏడాది డిసెంబర్ 9న లిఖితపూర్వకంగా హామీ ఇవ్వడం ఆందోళన నిర్మించారని అన్నారు.అయితే ఆ తర్వాత ప్రభుత్వం తన వాగ్దానాలను నెరవేర్చకుండా అన్నదాతలకు ద్రోహం చేసిందని ఆయన విమర్శించారు. రైతులకు ద్రోహం చేసిన నందునే ఈరోజు విద్రోహ దినం పాటిస్తూ రాస్తారోకో నిర్వహిస్తున్నాం. ... కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర చట్టం కోసం ఒక అధికారిక కమిటీని రైతుల భాగస్వామ్యంతో ఏర్పాటు చేస్తామన్నారు. దేశవ్యాప్తంగా రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేస్తామని అన్నారు. మృతి చెందిన రైతు కుటుంబాలకు పరిహారం చెల్లిస్తామని, లఖింపూర్ కేరి ఘటనకు బాధ్యులైన మంత్రి అజయ్ మిశ్రా మంత్రి వర్గం నుంచి తొలగించాలి. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ డిసెంబర్ 26న నాగపూర్ లో మాట్లాడుతూ వ్యవసాయ బిల్లులు ఎన్నికల తర్వాత మళ్లీ తీసుకొస్తామన్నారు. అయిన నరేంద్ర మోడీ మనసులో పెట్టుకుని దేశానికి పెద్ద మోసం చేస్తున్నారు అన్నారు. మన మండలంలో ఈసారి అన్నావృష్టి, అతివృష్టి వల్ల రైతులు పూర్తిగా దెబ్బ తిన్నారు. పత్తి, మిరప, ఉల్లి తదితర పంటలు పూర్తిగా దెబ్బతిని రైతులు కోలుకోలేని ఈ పరిస్థితుల్లో ఉన్నారు. ప్రభుత్వము కౌతాళం మండలం ని కరువు మండలంగా ప్రకటించి రైతులకు ఎకరాకు పత్తికి,ఉల్లి పంటలకు కు 30,000 మిరపకు 50,000 నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి మేలిగిరి ఈరన్న, రైతు సంఘం నాయకులు ఉలిగయ్య వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు వీరేష్ ,నాయకులు వలి ,వెంకన్న ,రామలింగ, రైతు కూలీ సంఘం మండల కార్యదర్శి జగదీష్, నాగేంద్ర, మహాదేవ మల్లికార్జున బసువా, తదితరులు పాల్గొన్నారు.

### 3న ఎమ్మెల్యే చేతుల మీదుగా జొన్నగిరి చెరువు అభివృద్ధి పనులకు భూమి పూజ..

### .మండల అధ్యక్షులు జిట్టా నాగేష్

తుగ్గలిజనవరి 31, ( విభారె)తుగ్గలి మండల వ్యాప్తంగా ఉన్న పలు చెరువులకు 36 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులను ఎమ్మెల్యే 3 న ప్రారంభించనున్నారు.చెరువుల అభివృద్ధి పనులలో భాగంగా ఫిబ్రవరి 3 గురువారం రోజున ఉదయం 10 గంటలకు ఐదు కోట్ల నిధులతో జొన్నగిరి చెరువు అభివృద్ధి పనుల భూమి పూజను ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి నిర్వహిస్తున్నట్లు తుగ్గలి మండల మండల కన్వీనర్ జిట్టా నాగేష్ తెలియజేశారు.

# ప్రైవేటు విద్యాసంస్థల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో యజమానులు వైఫల్యం





ఎమ్మిగనూరుజనవరి 31, ( విభారె) విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ధర్నా: ఏఐఎస్ఎఫ్ఎమ్మిగనూరు పట్టణంలో ఉన్నటువంటి ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలలో విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో వాటి యజమానులు పూర్తిగా విఫలం చెందారని, కాబట్టి తక్షణమే విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ తాలూకా సమితి ఆధ్వర్యంలో స్థానిక సోమప్ప సర్కిల్ నందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జిల్లా సహాయ కార్యదర్శి విజేంద్ర, తాలూకా అధ్యక్ష కార్యదర్శు మునిస్వామి,సమీఉల్లా, తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణంలో ఉన్నటువంటి విద్యాసంస్థల యజమానులు ఫీజులు వసూలు చేయడం మీద ఉన్న శ్రద్ధ విద్యార్థులు కనీస మౌలిక సదుపాయాలు అయినటువంటి బాత్ రూమ్ లు, లైబ్రరీ, తాగునీటి వసతి, విశాలమైన తరగతి గదులు,గ్రౌండు, మొదలైన వంటివి ఏర్పాటు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందారని, విద్యాశాఖ అధికారులు కూడా ఇలాంటి సదుపాయం కల్పించిన తర్వాత పాఠశాలలకు అనుమతి ఇవ్వాల్సి ఉండగా,అందుకు విరుద్ధంగా డబ్బులకు అమ్ముడు పోయి అడ్డ దారిలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల ఏర్పాటుకు అనుమతి ఇస్తున్నారని వారు తెలిపారు. ఇప్పటికే ఫీజుల పేరుతో విద్యార్థుల రక్త మాంసాలను పీక్కు తినే పద్ధతిలో ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అలాంటి సదుపాయాలు లేనటువంటి ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల పై విద్యాశాఖ అధికారులు నిజాయితీతో విచారణ చేపట్టి, సదుపాయం లేనటువంటి విద్యాసంస్థలు సీజ్ చేయాలని వారు ప్రభుత్వ అధికారులకు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ తాలూక సహాయ కార్యదర్శి ఖాదర్ బాషా, సమీర్, దస్తగిరి, వీరేంద్ర, నభి, మహేష్, రవి, సురేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

### నంద్యాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులుగా మైనార్టీ నాయకులకు అవకాశం ఇవ్వాలి

### రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి షేక్ మస్తాన్ ఖాన్

నంద్యాల జనవరి 31, ( విభారె) నంద్యాల పట్టణంలో సోమవారం నాడు ఓ ప్రకటనలో రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి షేక్ మస్తాన్ ఖాన్ మాట్లాడుతూ నంద్యాల యందు కొన్ని సంవత్సరాలుగా అన్ని కులాల వారికి నంద్యాల కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఇచ్చారని కాని మైనార్టీ వారికి ఇవ్వ డం లేదని ఆయన అన్నారు. నంద్యాల యందు అధిక జనాభా కలిగిన ముస్లిం సోదరులు ఉన్నారని ఆయన అన్నారు. కావున స్టేట్ కాంగ్రెస్ కమిటీ నాయకులు ఆలోచించి నంద్యాల యందు కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా ముస్లిం సోదరులకు అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు.

# శృతిని అంతమాటన్న నిర్మాత ఎవరు?



మాస్ మహారాజా రవితేజ 'క్రాక్' చిత్రంతో మళ్లీ ట్రాక్ లోకి వచ్చింది శృతిహాసన్. ఈ మూవీతో మళ్లీ వార్తల్లో నిలిచి పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సరసన నటించే గోల్డెన్ ఛాన్స్ కొట్టేసింది. శృతిహాసన్ నటిస్తున్న తాజా చిత్రం 'సలార్'. ప్రభాస్ హీరోగా అత్యంత భారీ స్థాయిలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ప్రశాంత్ నీల్ రూపొందిస్తున్నారు. ఇప్పటికే 50 శాతం చిత్రీకరణ పూర్తయింది. త్వరలోనే తాజా షెడ్యూల్ త్వరలోనే ప్రారంభం కాబోతోంది.విహార యాత్రకు యూరప్ వెళ్లిన ప్రభాస్ ఇటీవల హైదరాబాద్ తిరిగి వచ్చేశారు. దీంతో ఈ మూవీ తాజా షెడ్యూల్ కు సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ రోజు 'సలార్' హీరోయిన్ శృతిహాసన్ పుట్టిన రోజు. ఈ సందర్భంగా చిత్ర బృందం ఫస్ట్ లుక్ ని రిలీజ్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు అందజేసింది. ఇదిలా వుంటే శృతిహాసన్ ఓ షాకింగ్ విషయాన్ని బయటపెట్టింది. తనని ఓ నిర్మాత తగ్గించుకుంటే మంచి దని సలహా ఇచ్చారని చెప్పి షాకిచ్చింది.కరోనా విళయతాండవం చేస్తున్న సమయంలో స్టార్స్ తమ పారితోషికాలు తగ్గించుకోవాలనే చర్చ జరిగింది. చాలా వరకు సినీ కార్మిక సంఘాలు ఈ విషయంలో స్టార్స్ ఆలోచించాలని కోరాయి. కానీ ఏ ఒక్కరూ ఈ విషయంలో తగ్గడం లేదు సరికదా గతంతో పోలిస్తే భారీగా పారితోషికాలు పెంచేసి షాకిస్తున్నారు. ఇక శృతిహాసన్ ని అంతా చెబుతున్నట్టే తన పారితోషికం తగ్గించుకోవాలని ఓ నిర్మాత కోరాడట. అయితే అతనికి శృతి దిమ్మదిరిగే సమాధానం చెప్పిందట. నేను తగ్గించుకోవడానికి సిద్ధమే కానీ హీరోలు తగ్గించుకున్నప్పుడే తాను కూడా తగ్గిస్తానని తెలిపి షాకిచ్చిందట.కరోనా సమయంలో నా రెమ్యునరేషన్ తగ్గించుకోమని ఓ నిర్మాత అడిగాడు. ఆ టైమ్ లో నా సినిమాలో హీరో మాత్రం రెమ్యునరేషన్ తగ్గించుకోవడానికి ఇష్టపడలేదు. నేను వెంటనే కుదరదని చెప్పేశాను. హీరో హీరోయిన్ లు పారితోషికాల మధ్య చాలా వ్యత్యాసం వుంది. ఎంతంటే కనీసం కలలో కూడా ఊహించలేనంత. కాబట్టి హీరోలతో సమానంగా హీరోయిన్ లకు రెమ్యునరేషన్ ఇవ్వాలని డిమాండ్ చేయడం అవివేకం అవుతుంది. దాని గురించి మాట్లాడ్డం కూడా చాలా ఇబ్బంది. అంటూ తనకు ఎదురైన అనుభవాన్ని పంచుకుంది. అయితే అలా తనని అడిగిన నిర్మాత ఎవరు? .. తను తగ్గించుకుంటానన్నా నేను మాత్రం తగ్గించుకోను అని చెప్పిన హీరో ఎవరన్నది మాత్రం శృతి బయటపెట్టలేదు.ఇక తను నటిస్తున్న 'సలార్' మూవీ గురించి పలు ఆసక్తికర విషయాల్ని ఈ సందర్భంగా వెల్లడించింది శృతి ' సలార్' పూర్తి స్థాయి యాక్షన్ డ్రామా. అయితే ఇందులో నేను 'క్రాక్' తరహాలో యాక్షన్ సన్నివేశాలు చేయలేదు. కథలోనే యాక్షన్ వుంది. ఇందులో నా పాత్ర చాలా సహజంగా సాగుతుంది. సినిమాలో నా పాత్రకు ప్రాధాన్యత వుండదని చాలా మంది ప్రచారం చేస్తున్నారు. కానీ అసలు ట్విస్ట్ ఏంటంటే కథను నడిపించేదే నా పాత్ర. ఇంతకు మించి ఈ సినిమా గురించి ఏమీ చెప్పలేను లెప్పకూడదు కూడా' అని షాకింగ్ విషయాన్ని బయటపెట్టింది శృతి.

# నాపై కూడా ఐరన్ లెగ్ ముద్ర వేశారు: కీర్తి సురేశ

కీర్తి సురేశ్ ప్రధాన పాత్రను పోషించిన 'గుడ్ లక్ సఖి' ఈ రోజునే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. నాగేశ్ కుకునూర్ దర్శకత్వం వహించిన ఈ సినిమాను సుధీర్ చంద్ర నిర్మించాడు. ఈ సినిమాలో కీర్తి సురేశ్ గిరిజన యువతిగా కనిపిస్తుంది. ఊళ్లో వాళ్లంతా కూడా ఆమెను ఐరన్ లెగ్ గా చూస్తుంటారు. ఆమె ఎదురొస్తే ఎలాంటి పనైనా ఆగిపోవలసిందే .. ఎలాంటివారైనా నష్టాలపాలు కావలసిందే. ఈ విషయాలను ఒక పాటలో చూపించేశారు కూడా. అందువలన ఆమె కనిపిస్తే చాలు వాళ్లంతా కంగారు పడిపోతుంటారు. త్వరగా పెళ్లి చేసుకుని తమ ఊరు నుంచి ఎప్పుడు వెళ్లిపోతావని అడుగుతుంటారు. అంతా ఒక నష్ట జాతకురాలుగా చూసే ఒక యువతి అంతర్జాతీయ స్థాయిలో ఆ ఊరికి ఎలాంటి పేరు తెచ్చిపెట్టిందనేదే ఈ కథ. ఈ సినిమాను గురించి కీర్తి సురేశ్ మాట్లాడుతూ కెరియర్ ఆరంభంలో తాను కూడా ఐరన్ లెగ్ అనే విమర్శలను ఎదుర్కొన్నానని చెప్పింది. "మలయాళ ఇండస్ట్రీలో హీరోయిన్ గా నా కెరియర్ మొదలైంది. నా మొదటి సినిమా కొన్ని కారణాల వలన ఆగిపోయింది. ఆ తరువాత రెండు సినిమాలు కూడా మధ్యలోనే ఆగిపోయాయి. దాంతో కొంతమంది నాపై ఐరన్ లెగ్ ముద్రవేశారు. నన్ను పెట్టుకుంటే ఆ సినిమా ఆగిపోతుందనే ప్రచారం చేశారు. అలాంటి ప్రచారం కారణంగా కొన్ని అవకాశాలు పోయాయి. ఐరన్ లెగ్ అనే విమర్శలు నా వరకూ వచ్చినప్పుడు నాకు చాలా బాధ కలిగేది. అయినా పట్టించుకోనట్టుగా నా పనిని నేను చేస్తూ వెళ్లాను. ఐరన్ లెగ్ అనే విమర్శల నుంచి నేను బయటపడటానికి దాదాపు మూడేళ్లు పట్టింది. నాకే కాదు .. కెరియర్ ను మొదలుపెట్టిన చాలా మంది కథానాయికలు ఇలాంటి విమర్శలను ఎదుర్కొన్నవారే. వాళ్లంతా కూడా నా మాదిరిగా బాధపడినవారే. నా పనితీరే నాకు సక్సెస్ ను తెచ్చిపెడుతుంది. ఆ సక్సెస్ మాత్రమే ఆ విమర్శలకు సమాధానం చెబుతుందని భావిస్తూ ముందుకు వెళ్లాను.చివరికి నేను అనుకున్నదే జరిగింది. ఒక్కో సక్సెస్ పడుతూ ఉండటంతో విమర్శలన్నీ చెదిరిపోయాయి. అవమానించిన వాళ్లంతా మళ్లీ కంటికి కనిపించలేదు" అని చెప్పుకొచ్చింది. ఇక తెలుగులో కీర్తి సురేశ్ 'సర్కారువారి పాట' చేస్తోంది. మహేశ్ బాబు కథానాయకుడిగా పరశురామ్ ఈ సినిమాను రూపొందిస్తున్నాడు. అలాగే 'భోళా శంకర్'లో చిరంజీవి చెల్లెల్లి పాత్రలో ఆమె కనిపించనుంది. నాని హీరోగా చేస్తున్న 'దసరా' సినిమాలోను ఆమెనే హీరోయిన్.



# ఆరోగ్యాన్ని పెంచే పనస?



తీయగా, ఎక్కువ పీచుతో ఉండే పనస పండును ఇష్టంగా తింటాం. క్యాలరీలతో నిండిన ఈ పం డులో కొలెస్ట్రాల్ అస్సలుండదు. ఆరోగ్యానికి, అందానికి మేలు చేసే గుణాలు పనసలో ఎక్కువ. ఈ పం డుతో కలిగే ఇతర ప్రయోజనాలేమంటే..పనస పండులో ఎ, సి, ఈ, కె, బి6, నియాసిన్ విటమిన్లతో పాటు రక్తం తయారీకి అవసరమైన కాపర్, మాంగనీస్, మెగ్నీషియం వంటి సూక్ష్మపోషకాలు ఉంటాయి. ఇవి రక్తహీన త ముప్పును అడ్డుకుంటాయి.పనస గింజల్లో ప్రొటీన్లు మెండు. అందుకే వీటిని పలురకాల వంటకాల్లో రుచికోసం వాడతారు. పప్పు ధాన్యాలలో లభిం చే పోషకాల్లో దాదాపు ఈ గింజల్లో లభిస్తాయి.తల భాగంలో రక్తప్రసరణ సవ్యంగా జరిగేందుకు పనస పం డు తోడ్పడుతుంది. శిరోజాలు ఏపుగా పెరుగుతాయి.టి గింజల్లోని విటమిన్ ఎ కంటిని ఆరోగ్యంగా ఉంచుతుంది. పొడిజుట్టు, వెంట్రుకలు కొస భాగంలో చిట్లిపోవడం వం టి సమస్యలను నివారించి, శిరోజాలను సంరక్షిస్తుంది.పనస పండులోని సి విటమిన్ శక్తిమంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. సాధారణంగా వచ్చే జలుబు, దగ్గు, ఫ్లూను అడ్డుకుంటుంది..తక్కువ క్యాలరీలు ఉన్నప్పటికీ, ఫ్రక్టోజ్, సుక్రోజ్ చక్కెరలు శరీరానికి వెంటనే శక్తినందిస్తాయి. ఈ పండులో కొలెస్ట్రాల్ ఉండదు.

# కైకాలకి పద్మశ్రీ దక్కకపోవడం పట్ల అభిమానుల అసహనం!



కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారాలను ప్రకటించింది. అయితే ఎప్పటి మాదిరిగానే ఈ సారి జాబితాలో కూడా కైకాల సత్యనారాయణ పేరు అందులో కనిపించలేదు. దాంతో ఈ విషయంలో చాలామంది తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. కైకాల ఈ తరం నటుడు కాదు .. నటుడిగా ఆయన ప్రయాణం ఈనాటిది కాదు. అప్పట్లో ఎన్వీఆర్ .. గుమ్మడి .. కైకాల ముందువరుసలో ఉన్న కేరక్టర్ ఆరిస్టులు. ఆ జాబితాలో ప్రస్తుతం ఉన్నది కైకాల మాత్రమే. పద్మశ్రీ పురస్కారంతో ఆయనను గౌరవించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.పద్మశ్రీ పురస్కారాల జాబితాలో కైకాల పేరు లేకపోవడం ఆయన అభిమానులకు మరోసారి ఆవేదన కలిగిస్తోంది. అర్థశతాబ్దానికి పైగా తన నట ప్రయాణంలో ఆయన అనేక విభిన్నమైన .. విలక్షణమైన పాత్రలను పోషించారు. 700 సినిమాలకి పైగా చేశారు. సాంఘిక .. జానపద .. చారిత్రక .. పౌరాణిక చిత్రాలలో తన ప్రత్యేకతను చాటుకున్నారు. తనకి ముందు ఎస్వీఆర్ వేసిన రావణుడు .. యముడు .. ఘటోత్కచుడు .. కంసుడు .. వంటి పాత్రలను చేసి మెప్పించినవారా యన. గంభీరమైన రూపం .. అందుకు తగిన వాయిస్ తో మంత్రముగ్ధులను చేసిన మహానటుడు.అలాంటి కైకాలకి పద్మశ్రీ అందకపోవడం నిజంగా బాధపడవలసిన విషయమేనని ఆయన అభిమానులు అసంతృప్తిని .. అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు ఆయన పద్మశ్రీ పురస్కారాన్ని గురించి ఆలోచన చేసే పరిస్థితుల్లో కూడా లేరు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలే కోలుకున్నారు. తనకి పద్మశ్రీ రాకపోవడం గురించి ఆయన గతంలోనే కొన్ని ఇంటర్వ్యూలలో స్పందించారు. "అవార్డులు .. పురస్కారాలు ఒక కళాకారుడికి కొత్త ఉత్సాహాన్ని ఇస్తాయి .. కొత్త ఊపిరిపోస్తాయి. కానీ ఏ కారణంగా నాకు రావడం లేదన్నది నాకే తెలియడం లేదు. ప్రజల అభిమానాన్నే పెద్ద అవార్డుగా భావిస్తున్నాను" అంటూ ఆయన తన సంస్కారాన్ని చాటుకున్నారు. కైకాల ప్రతిభా పాటవాలను ఆదిలోనే గుర్తించి ఎన్టీఆర్ ఆయన ప్రోత్సహించారు. "కైకాల మీరు ఈ వేషానికి ఒప్పుకుంటేనే ఈ సినిమా చేద్దాం .. లేదంటే పక్కన పెట్టేద్దాం" అని ఎన్టీఆర్ అనేవారని ఒక సందర్భంలో కైకాల చెప్పారు. అంతగా ఎన్టీఆర్ ను ప్రభావితం చేసిన వారాయన. ఇక ఎస్వీఆర్ ఒక వేదికపై తన వారసుడు కైకాల అని చెప్పారు. కైకాల ఎదురుగా నిలబడి డైలాగ్ చెప్పడానికి చాలామంది ఆర్టిస్టులు జంకేవారని అక్కినేని అన్నారు. ఇలా తన సమకాలికులతో ప్రశంసలను అందుకున్న కైకాలకు పద్మశ్రీ దక్కకపోవడం విచారించవలసిన విషయమే. ఇండస్ట్రీ పెద్దలు .. రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంపై దృష్టి పెట్టవలసిన అవసరం ఎంతనైనా ఉందనేది అభిమానుల వైపు నుంచి వినిపిస్తున్న మాట.

# టీమిండియా మాజీ కెప్టెన్, బీసీసీఐలపై సంచలన వ్యాఖ్యలు చేసిన భజ్జీ

టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని, బీసీసీఐలపై భారత మాజీ ఆఫ్ స్పిన్నర్ హర్భజన్ సింగ్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. 2011 వన్డే ప్రపంచకప్ గెలిచిన తర్వాత ధోని సీనియర్ల పట్ల నిర్దాక్షిణ్యంగా వ్యవహరించాడని, సరైన వివరణ ఇవ్వకుండా జట్టులో నుంచి అకారణంగా వెల్లగొట్టాడని వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. ధోని వ్యవహార శైలి కారణంగా తనతో సహా వీరేంద్ర సెహ్వాగ్, యువరాజ్ సింగ్, ఇర్ఫాన్ పఠాన్, వీవీఎస్ లక్ష్మణ్, రాహుల్ ద్రవిడ్ లాంటి ప్లేయర్లు తుది జట్టులో చోటు కోసం అష్టకష్టాలు పడ్డామంటూ బాధను వెల్లగక్కాడు. ఇందుకు నాటి బీసీసీఐ పెద్దల్లో కొందరు ధోనికి సహకరించారని, నా లాంటి వాడికి భారత క్రికెట్ బోర్డులో గాడ్ ఫాదర్‌లు ఎవ్వరూ లేకపోవడంతో కెరీర్‌లో గడ్డు పరిస్థితులను ఎదుర్కొన్నానని వాపోయాడు. ఓవైపు ధోనిని ఉద్దేశిస్తూ వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూనే.. మాజీ కెప్టెన్‌తో తనకెలాంటి విభేదాలు లేవని, అలా ఉండటానికి అతనేమీ నా భార్య కాదని వ్యంగ్యంగా వ్యాఖ్యానించాడు. ధోని కెప్టెన్సీలో ఉన్నత శిఖరాలు చేరే సమయానికి తాను టెస్ట్‌ల్లో 400కు పైగా వికెట్లు సాధించానని, అయినప్పటికీ ఎలాంటి వివరణ లేకుండా తనను జట్టులో నుంచి తప్పించారని గుర్తు చేశాడు. తనకు నాటి బీసీసీఐ పెద్దల మద్దతు ఉండివుంటే 600 వరకు టెస్ట్ వికెట్లు తీసి అప్పట్లోనే రిటైరయ్యేవాడినని తెలిపాడు.




EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**